

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 16, మార్చి 2024 — 16 పేజీలు


## ధరణి రికార్డులు పరిశీలించిన కలెక్టర్

**-తప్పులు దొర్లకుండా లబ్ధిదారుల ఈ-కేవైసీ నమోదుచేయాలి**

**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా**



*రఘునాథపల్లి, ప్రభాతవార్త :* ప్రజాపాలన దరఖాస్తు దారుల తప్పులు దొర్లకుండా ఈ-కేవైసీని నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహీసల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్

16లో...

## 'బీఆర్ఎస్‌కు' మరో షాక్



2లో..

**సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వరంగల్ ఎంపీ**

**సిట్టింగ్ టికెట్ ఇవ్వలేదని దయాకర్ అసంతృప్తి**

**కాంగ్రెస్‌లో చేరేందుకు చర్చలు**

*వరంగల్, ప్రభాతవార్త :* ఉద్యమాల గడ్డ ఓరుగల్లులో బీఆర్ఎస్ పార్టీకి షాక్‌లు తగులుతున్నాయి. పార్టీలోని ముఖ్యనేతల్లో ఒక్కొక్కరు కారు దిగుతున్నారు. తాజాగా వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారు. శుక్రవారం హైద రాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని ఆయన కలిశారు. దీంతో దయాకర్‌రావు కాంగ్రెస్‌లో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం తనకు

## వరంగల్ ఎంపీ సీటుపై కమ్యూనిస్టుల ఫోకస్




2వ పేజీలో

**లోకసభ సీటు కేటాయించాలని పట్టు**

**ఢిల్లీకి వెళ్లిన సీపీఐ నేతలు**

**కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చలు**

**వరంగల్ ఎంపీ అభ్యర్థిగా బీఆర్ లెనిన్‌కు కేటాయించాలని విజ్ఞప్తి**

వరంగల్, ప్రభాతవార్త : ఇండియా కూటమి పొత్తులో భాగంగా వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని దక్కించుకునేందుకు సీపీఐ రాష్ట్ర పార్టీ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. దేశవ్యాప్త పొత్తులో భాగంగా వరంగల్ సీటును దక్కించుకునేందుకు ఆ పార్టీ నేతలు కాంగ్రెస్‌పై ఒత్తిడి తెస్తున్నారు. వరంగల్ సీపీఐ అభ్యర్థిగా దివంగత కమ్యూనిస్టు నేత భగవాన్ దాస్ కుమారుడు, సీనియర్ జర్నలిస్టు బీఆర్ లెనిన్ కేటాయించాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో సీపీఐ హైకమాండ్ నుంచి పిలుపురావడంతో శుక్రవారం వరంగల్ నేతలు ఢిల్లీకి తరలివెళ్లారు.

**వరంగల్ సీటుపై పట్టు..** వరంగల్ పార్టమెంట్ స్థానాన్ని సీపీఐకి కేటాయించాలని తాము గట్టిగా

## భూలోక వైకుంఠం పేరుతో ప్రజలకు శఠగోపం..!!



16వ పేజీలో

**పుట్టగొడుగుల్లా ఫామ్‌హౌజ్‌లు**

**నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రేషన్లు**

**నిండా మునుగుతున్న కొనుగోలుదారులు**

*రఘునాథపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :* భూలోక వైకుంఠం పేరుతో రంగురంగుల బ్రోచర్లతో సరికొత్త రియల్ వ్యాపారం జోరుగా సాగుతోంది.. వ్యవసాయ భూములను ఫామ్‌హౌజ్‌లుగా మార్చేసి కొనుగోలు దారులకు రియల్‌వ్యాపారులు శఠగోపం

## లిక్కర్ కేసులో కవిత అరెస్ట్



2లో..

- డిల్లీకి తరలించిన ఈడీ అధికారులు
- అరెస్ట్‌పై ఈడి అధికారులతో కేటీఆర్ వాగ్వివాదం

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:* ఎన్నికల వేళ బీఆర్ఎస్ పార్టీకి, కేసిఆర్‌కు బిగ్‌షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. లిక్కర్ కేసులో మాజీ ఎంపి, ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. డిల్లీ నుండి సెర్చ్ వారెంట్‌తో వచ్చిన

## ఆర్టీసీ బస్సు.. డీసీఎం వ్యాన్ ఢీ

- 11 మందికి గాయాలు.. ఆసుపత్రికి తరలింపు
- ఘటన స్థలాన్ని పరిశీలించిన భూపాలపల్లి సీఐ, ఎస్సై

*భూపాలపల్లి రూరల్, మార్చి 15 ప్రభాతవార్త:* జయశంకర్ భూపాలపల్లి జిల్లా శివారు జాతీయ రహదారి మల్లంపల్లి క్రాస్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం జరిగింది. ఎదురెదురుగా ఆర్టీసీ



16 పేజీలో

## నిషేధమా... నీవెక్కడ..

**-తూతూ మంత్రంగా మున్సిపల్ అధికారుల చర్యలు**

**-అవగాహన సదస్సులు ఎక్కడ**

*పరకాల- ప్రభాతవార్త:* పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిషేదంపై తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు ఆరు నెలలకోసారి జరిమానాలు విధించడం తప్ప మున్సిపల్ అధికారుల స్పందన అక్కరకు రాని వ్యవహారంగా కొనసాగుతోంది. ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలను వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు ఎందుకు చేపట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే వ్యవహారాలు అన్ని జరుగుతూ... ఉంటే ఎప్పుడో ఒకసారి మేము

8లో..

# బీఆర్ఎస్‌కు మరో షాక్

మొదటి పేజీ తరువాయి :

వరంగల్ సిట్టింగ్ సీటు మరోసారి ఇవ్వకుండా కడయం కావ్యకు ప్రకటించడంపై తీవ్ర సంతృప్తి ఉన్నారు. మహబూబాబాద్ సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత కేటాయించగా, తనను ఎందుకు విస్మరించారని ఆవేదనలో ఉన్నాడు. పార్టీ అభివృద్ధికి, అధినేత కేసీఆర్‌కు విధేయతగా ఉన్నానని.. కానీ తనకు టికెట్ ఎందుకు ఇవ్వడం లేదని ఇంతవరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**కారు దిగుతున్న నేతలు..**

జిల్లాలోని ప్రముఖులు కారు దిగి ఇతర పార్టీలో చేరుతున్నారు. ముఖ్య నాయకులతో పాటు ద్వితీయ శ్రేణి క్యాడర్ కూడా బీఆర్ఎస్ పార్టీని వీడుతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యతో మొదలైన రాజీనామాల పరంపర ఊపందుకుంది. ఎన్నికలకు ముందు హనుమకొండ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ బీఆర్ఎస్ పార్టీని వీడారు. అలాగే మహబూబాబాద్ మాజీ ఎంపీ సీతారాంనాయక్ కూడా బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. వర్ధన్నపేట మునిసిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు చేరారు. అదేబాటలో దాదాపు 30 మంది వరంగల్ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు కాంగ్రెస్ చేరడంతో పాటు మేయర్ గుండు సుధారాణి కూడా చేరేందుకు సిద్ధంగా



ఉన్నట్లు తెలిసింది. అలాగే బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కారు దిగి కమలం పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. మొత్తంగా బీఆర్ఎస్ క్యాడర్ అంతా కాంగ్రెస్, బీజేపీ బాట పడుతున్నారు. తాజాగా పసునూరి దయాకర్ సీఎం రేవంత్‌రెడ్డి కలవడం హాట్‌టాపిక్ మారింది.

# లిక్కర్ కేసులో కవిత అరెస్ట్

మొదటి పేజీ తరువాయి :

వచ్చిన పది మంది అధికారులు కవిత ఇంట్లో సోదాలు జరిపి డాక్యుమెంట్‌లు స్వాధీనపరుచుకున్నారు. అనంతరం కవితను అరెస్టు చేస్తున్నట్లు కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. కవిత అరెస్టు విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్‌లతో పాటు ముఖ్య నేతలు కవిత నివాసినికి చేరుకున్నారు. ఈ సందర్భంలో మాజీ మంత్రులను ఈడీ అధికారులు ఇంటిలోనికి ప్రవేశించకుండా అడ్డుకున్నారు. దీంతో ఈడీ అధికారులు, ఎన్‌ఫోర్స్మెంట్ అధికారులతో కేటీఆర్ వాగ్వివాదానికి దిగారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారని, అరెస్ట్ చేయబోమని సుప్రీం కోర్టులో మాట ఇచ్చి ఎలా మాటతప్పుతారని నిలదీశారు. కోర్టులో ఈడీ అధికారులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కావాలనే కక్ష పూరిత ధోరణీతో శుక్రవారం సోదాలకు వచ్చి అరెస్ట్ చేస్తారా అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈడీ అధికారులు ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసి డిల్లీ కి తరలించారు.

**కేసిఆర్ అత్యవసర సమావేశం...**

నందినగర్ నివాసంలో పార్టీ ముఖ్యులతో సమావేశమైన మాజీ సీఎం కేసిఆర్ అత్యవసర సమావేశ అనంతరం కవిత అరెస్ట్‌కు నిరసనగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంద్‌కు పిలిపునిచ్చినట్టు సమాచారం.

# కాసులు మీకు.. కష్టాలు మాకా..

**-పొలాల్లో కందకాలు .. సీసవక్కలు,**
**వెదురుకర్రలు తొలగించని వైనం**
**-కాంట్రాక్టర్‌లకు కాసులు కురిపించిన జాతర పనులు**
**-ప్లాట్‌ల వ్యాపారంలో దళారులకు**
**చేతి నిండా సంపాదన**
**-పంట పొలాల్లో మరుగుదొడ్ల కందకాలు**
**పూడ్చని అధికారులు**
**-మేడారం పరిసర గ్రామాల**
**ప్రజాప్రతినిధులు, రైతుల ఆరోపణ**

మేడారం, ప్రభాతవార్త :

కాసులు మీకు .. కష్టాలు మాకా .. అని మేడారం పరిసర గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు, రైతులు ఆరోపిస్తున్నారు. జాతర సమయంలో భక్తులకు సౌకర్యం కోసమని చుట్టుపక్కల గల గ్రామాల సమీప పొలాల్లో మరుగుదొడ్లను కట్టించారు. మూడు మీటర్‌ల లోతు, 12 ఫీట్ల పొడువునా దొడ్లను నిర్మించారు. జాతర అనంతరం మరుగుదొడ్లను ఇనుప సామాగ్రిని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కాంట్రాక్టర్‌లు తీసుకెళ్ళారు. సిమెంట్ రింగ్‌లు, బేషన్‌లను కాంట్రాక్టర్‌లను తీసుకుని వెళ్ళారు. పంట పొల్లాల్లో కందకాలు పూడ్చకుండా వదిలివేశారు. రాళ్ళు, సీసావక్కలు వదిలి వేశారు. జంపన్నవాగు పొడువునా రెండు వైపులా గల పొలాల్లో మరుగుదొడ్ల కందకాలు ఉన్నాయి. ఊరట్టం, కన్నెబెల్లి, కొత్తూరు, రెడ్డిగూడెం, చిలకలగుట్ట, నార్లాపురం, వెంగళాపురం, గోనెపెల్లి, కాల్వపెల్లి, చింతలక్రాస్ వద్ద ఈ ఏరియాలలో ఈ విధమైన పనులతో పాడైన పొలాలు ఉన్నాయి. రెండు సంవత్సరాల వరకు సాగు చేసేందుకు పనికి రాకుండా ఉన్నాయి.



**-కలెక్టర్ తల్లి .. మాకు కష్టాలు మళ్ళీ ..**

కలెక్టరమ్మా ... మాకు కష్టాలు మళ్ళీ వచ్చాయి... వర్షాకాలం రాకముందే పొలాలను సాగు చేసుకోవాలి .. దుక్కులు సాగుబడిలో కందకాలు సీస వక్కలు, కాళ్ళకు, చేతులకు కుచ్చుకోని గాయాలు అవుతున్నాయి. కాసులు కురిపించే పనులు కాంట్రాక్టర్‌లకు అప్పగించారు. కష్టాలు తెచ్చే పనులను మళ్ళీ వచ్చాయని రైతులు మొత్తుకుంటున్నారు. మీరైనా చర్యలు చేపట్టి ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల నిర్వాకంపై పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. మా పొలాలు గట్టు కూలగొట్టి పార్కింగ్ చేయించారు. బాగు చేయించమని ఎవరు ఇటువైపుగా కన్నెత్తి చూడడం లేదంటున్నారు. అధికారులు వచ్చే విధంగా చొరవ చూపాలని కోరుతున్నారు.

**-పంట నష్టం లేదు .. పంట సాగు లేదు ..**

మేడారం పరిసర గ్రామాల్లో రైతులకు చెందిన పొల్లాల్లో వర్షాకాలం పంట నష్టం అవుతుంది. 10 సంవత్సరాల కాలంగా ఇదే పరిస్థితి నెలకొంది. జంపన్నవాగు వరద ఉధృతితో పొంగి ప్రవహిస్తుంది. పంట అంతా నేలపాలు అవుతుంది. వరదకు కొట్టుకుపోతుంది. దుర్వాసన వల్ల పొలాలు సాగుకు పనికిరాకుండా పోతున్నాయి. మా కష్టాన్ని ఆలకించి పరిహారం చెల్లించే విధంగా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఈ విషయంపై దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**- ఎంపీపీ కళావతి**

సంగెం, మార్చి 15, ప్రభాతవార్త:-




మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే వారి దుర్భర జీవితము నుండి విముక్తులు అవుతారని సంగెం మండల ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ శాంతి మండల సమాఖ్య సంఘం డీఆర్‌డిఏ ఆద్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకులను మండల కేంద్రంలోని శాంతి మండల సమాఖ్య భవనములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా ఎంపీపీ కళావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మహిళా సంఘాలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు పొదుపును అలవర్చుకొని వారి యొక్క జీవనోపాది కోసం ముందుగా చిన్న చిన్న కుటీర వ్యాపారులు చేసుకుంటూ పెద్ద పెద్ద పరిశ్రమలు స్థాపించినప్పుడే బలోపేతం చెందుతూ సమాజానికి దోహద పడుతారు అని ఆమె మహిళ సంఘాలకు ఉద్బోదించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు శెర్ప సిబ్బంది సలహాల సూచనలతో సంఘాల ఆదాయ అభివృద్ధిని పెంపొందించడము అభింనదనీయమని ఆమె కొనియాడారు. మహిళ సంఘాల అభివృద్ధి కోసం రాయతీ రుణాలు, వడ్డీ లేని రుణాలు ఇస్తున్న క్రమంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా బలోపేతం కావాలని సూచించారు. మహిళలు మగవారితో సమానముగా సాదికారిగా సాధించాలని ఎంపీపీ మహిళా సంఘాలను ఉత్తేజపరిచారు. అనంతరం వడ్డీలేని రుణాలు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎంపీపీ ఘనంగా పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మల్లయ్య, యూనియన్ బ్యాంక్ మేనేజర్ వై.అనిల్, ఏపిఎం డి.కిషన్, మాజీ సంగెం సెర్ఫ్ అద్యక్షురాలు ఉమారాణి సిబ్బంది రాజామణి, రేణుక, సంధ్యారాణి, డీఆర్‌డీఏ సీసిలు బొజ్జ సురేష్, స్వరూప, రాణి, రాజయ్య, కుమారస్వామి, కృష్ణమూర్తి, సురేష్, ఏలియా, సుజాత, వీవోఏలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# వరంగల్ ఎంపీ సీటుపై కమ్యూనిస్టుల ఫోకస్

మొదటి పేజీ తరువాయి :

పట్టుబతున్నామని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లిన నేతలతో అతను అక్కడి విషయాలు వివరించారు. ఇప్పటికి కాంగ్రెస్ అధిష్ఠానంతో చర్చించామని తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుంచి ఒక్కో సీటు కేటాయించాలని అడుగుతున్నామని తెలిపారు. ఇందుకు కాంగ్రెస్ హైకమాండ్ సానుకూలంగా స్పందించిందన్నారు.

**ఢిల్లీలో పలువురితో చర్చలు..**

ఢిల్లీకి వెళ్లిన జిల్లా నేతలు వరంగల్ పార్లమెంట్ కేటాయించాలని పలువురి నేతలతో చర్చలు జరిపారు. శుక్రవారం ఢిల్లీలోని కేంద్ర కార్యాలయం అజయ్‌భవన్‌లో సీపీఐ జాతీయ జనరల్ సెక్రటరీ డి.రాజా, సెంట్రల్





సెక్రటీరియెట్ సభ్యులు రామకృష్ణ పండా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకటరెడ్డిలను జిల్లాకు చెందిన సీపీఐ నేతలు కలిశారు. వీరిలో వరంగల్ పార్లమెంట్ టికెట్ ఆశిస్తున్న అభ్యర్థి, సీనియర్ జర్నలిస్టు బీఆర్ లెనిన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.విజయసారథి తదితరులు ఉన్నారు. కాగా, వరంగల్ పార్లమెంట్ పరిధిలో సీపీఐ నేతలు, కార్యకర్తలు అక్టివ్‌గా ఉన్నారని, కాంగ్రెస్ పార్టీ సహకరిస్తే ఎంపీ అభ్యర్థిని గెలుపించుకోవడం కష్టమేమి కాదని వారి ధీమా వ్యక్తం చేశారని తెలిసింది.

# పదవ తరగతి విద్యార్థులకు ఇబ్బందులు పెట్టకుండా హాల్‌టికెట్ ఇవ్వాలి

*వరంగల్ కలెక్టరేట్, మార్చి 15 ప్రభాతవార్త :*

పరీక్షలు దగ్గర పడుతున్న తరుణంలో ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులను ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా పరీక్ష హాల్ టికెట్లు అందించాలని ఎబీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని ప్రైవేటు విద్యార్థులతో కలిసి మాట్లాడి వారి సమస్యలు వివరించారు. ఈసందర్భంగా నరేష్ మాట్లాడుతూ వరంగల్‌జిల్లాలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు ట్యూషన్ ఫీజు చెల్లించడం లేదని కొన్ని ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. విద్యార్థుల సమస్యలు తెలియపరచడం కోసం గత రెండురోజుల నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన చరవాణికి విద్యార్థి సంఘం నాయకులు ఫోన్ చేయగా సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఈవిషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి విద్యార్థులకు హాల్ టికెట్ పంపిణీ



చేయడంలో జాప్యం చేస్తున్న ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపై చర్యలు తీసుకుని విద్యార్థులకు సకాలంలో హాల్‌టికెట్స్ పంపిణ చేసే విధంగా చూడాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రశాంత్, వినయ్, వినోద్‌కుమార్, బిన్నీ, రఘు, ప్రమోద్, మురళి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# బల్దియా ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

*వరంగల్ కార్పోరేషన్, మార్చి 15 ప్రభాతవార్త :*



బల్దియా ఔట్‌సోర్సింగ్ డ్రైవర్స్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు శుక్రవారం ప్రధాన కార్యాలయ ఆవరణలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయుసీ జిల్లా అధ్యక్షులు పుల్ల రమేష్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులుగా మేకల దేవేందర్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా నాగుల శ్రీకాంత్, కోశాధికారిగా దొడ్డిపాటి రాజేందర్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి కుమార్, కేతిరి పైడయ్య, కార్యదర్శిగా ఉసిల్ల ఆనందరావు, ప్రచార కార్యదర్శిగా వైనాల క్రాంతికుమార్, గుంజ రవి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా కార్యవర్గ సభ్యులు ఐఎన్‌టీయుసి జిల్లా అధ్యక్షుడు రమేష్ వారితో కలిసి ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌ను, అదేవిధంగా చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.రాజేష్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం రవి, ఐలయ్య, బైరబోయిన గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్

## -ఎమ్మెల్యే నాగరాజు

*హసన్ పర్తి ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, అధిక నిధులు కేటాయించడం జరుగుతుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు తెలిపాడు. శుక్రవారం హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశాడు. ఉదయం 10 గంటలకు రపారంభమైన ఆయన శంకుస్థాపనలో సాయంత్రం 5 గంటల వరకు కొనసాగడం విశేషం. మొదట గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటవ డివిజన్ పలువేల్పుల, పెగడపల్లిలో రూ.20లోలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశాడు. అనంతరం హసన్ పర్తి మండలంలోనికి ప్రవేశించిన ముందుగా నాగారం గ్రామంలో రూ.10లోలతో సిసి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు. అనంతరం పెంబర్తి గ్రామంలో రూ.20లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు పూజా కార్యక్రమాన్ని నిర్వహించాడు. అదే విధంగా గుంటూరు పల్లి గ్రామంలో రూ.4లోలతో, సీతంపేట గ్రామంలో రూ.5లక్షలతో, అనంతసాగర్ గ్రామంలో రూ.12లక్షలతో, మడిపల్లి గ్రామంలో రూ.7.5లక్షలతో, జయగిరి గ్రామంలో రూ.5లక్షలతో, ఎల్లాపూర్‌లో రూ.13.5లక్షలతో అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు అ భివృద్ధి చెందినపుపడే దేశం అభివృద్ధి చెందుతుందని, నమ్మిన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పనులు



చేపడుతుందని తెలిపాడు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాకన కాంగ్రెస్ సెల్ అధ్యక్షుడు తంగళ్ళపల్లి తిరుపతి, గడ్డం శివరాం ప్రసాద్, చందా సంతోష్, కాంగ్రెసన పార్టీ మండల యూత్ అధ్యక్షుడు సౌరం చరణ్, మాజీ జెడ్పిటిసి పోతరాజు శ్యామల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ట్రాఫిక్ సిఐ శ్రీధర్

*పోచమ్మ మైదాన్, మార్చి 15, ప్రభాతవార్త*



వరంగల్ నగరంలోని శుక్రవారం రోజు వరంగల్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్ పరిధిలో టూ వీలర్లపై ఐదుగురు మైనర్లు డ్రైవింగ్ చేసే వ్యక్తులను గుర్తించి వారిపై జువెనైల్ కోర్టులో ఛార్జిషీటున ఫైల్ చేయగా వారికఇ రెండు రోజుల బాలల అబ్జర్వేషన్ హోంకి తరలించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ శ్రీధర్ మాట్లాడుతూ నగరంలో వాహనాలు నడిపే మైనర్లను పట్టుకుని ఛార్జ్ షీట్ ఫైల్‌చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరుగుతుందని, ముఖ్యంగా పిల్లలపై గారాబంతో తల్లిదండ్రులు మైనర్లకు ఎటువంటి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు.

# ఎంపి వద్దిరాజుకు శుభాకాక్షలు

*పోచమ్మ మైదాన్, మార్చి 15, ప్రభాతవార్త*



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను టిఎన్‌జిఓ మాజీ అధ్యక్షులు కారం రవీందర్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు పరిటాల సుబ్బారావులు కలిసి హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి రవిచంద్ర రాజ్యసభకు ఇటీవల మరోసారి కేసీఆర్ ఆశీస్సులతో ఏకగ్రీవంగా ఎన్నికైన తర్వాత రవీందర్ రెడ్డి, సుబ్బారావులు హైదరాబాద్ బంజారా హిల్స్ ఎమ్మెల్యే కాలనీలో ఆయన నివాసానికి వెళజ్ల మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపి వద్దిరాజును శాలువాతో ఆత్మీయంగా సత్కరించారు.

# నేరాలు-దారుణాలు

# ఉచిత పుస్తకాలు పంపిణీ

*ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 15 ప్రభాతవార్త :*

వరంగల్ జిల్లా సెంట్రల్ లైబ్రరీ, కేయూ లైబ్రరీలో డీఎస్సీ(టీఆర్‌టీ) అభ్యర్థుల ప్రిపరేషన్‌కు సంబంధించిన అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేశారు. అదేవిధంగా అభ్యర్థులకు టెస్టులు నిర్వహించి టెస్ట్‌లో టాప్ వచ్చిన అభ్యర్థులకు డీఎస్సీకి సంబంధించిన వీడియోలు అండ్ బుక్స్ ఉచితంగా అందించడం జరిగింది. మిగిలిన అభ్యర్థుల కొరకు శ్రీ లక్ష్మి బుక్స్ హన్మకొండ చౌరస్తా వారి ఆధ్వర్యంలో 30శాతం డిస్కౌంట్‌తో పుస్తకాలను అందించారు. ఈ ఆఫర్ కొద్దిరోజులే ఉందని, అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కేయూ లైబ్రరీయన్ విద్యార్థులను కోరారు. ప్రతీరోజు ఉచిత టెస్ట్‌లు, ఉచిత క్లాస్‌లు నిర్వహిస్తామని శ్రీ అనూ పబ్లికేషన్స్ డైరెక్టర్, ఎస్‌జీటీ, ఎస్ఎ టాపర్ పొన్నగంటి శివయ్య అభ్యర్థులకు హామీ ఇచ్చారు.

# కాన్షిరాం జయంతి వేడుకలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*




ముల్కనూర్‌లో కాన్షిరామ్ జయంతి వేడుకలు ఘనంగా బీఎస్పీ కార్యకర్తలు నిర్వహించారు. శుక్రవారం అంబేద్కర్ కూడలి వద్ద బీఎస్పీ హుస్నాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు పులి నీరజ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి, అనంరతం వారు మాట్లాడుతూ.. బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థపై అధ్యక్షులు బహుజనులకు రాజ్యాధికారం కోసం తన జీవితాన్ని త్యాగం చేశాని గుర్తు చేశారు. అనంతరం ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు తూముల స్వామి, వడ్లూరి కుమార్, తాడూరు చిరంజీవి, గడిపే బిక్షపతి, గడప సందీప్, తెలంగాణ అంబేద్కర్ సంఘం కన్వీనర్ ఎల్తూరి ప్రేమ రాజ్, కోకన్వేర్ కొమ్మల రవీందర్, నద్దునూరి విజయ్, మిడిదొడ్డి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ప్రారంభించిన వైస్ ఎంపీపీ



*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

ముస్తఫాపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను వైస్ ఎంపీపీ ఏజ్రా ప్రారంభించారు. శుక్రవారం రోజున 3 లక్షల 75 వేల నిధులతో సిమెంట్ రోడ్డును వైస్ ఎంపీపీ టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వీరన్న నాయక్, కుమారస్వామి, ప్రభుదాస్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళశాలను అభినందించిన జన విజ్ఞాన వేదిక బాధ్యులు

*కాటారం, మార్చి 15, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల కళశాలలో శుక్రవారం జరిగిన బహుమతి ప్రధాన కార్యక్రమానికి రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి అధ్యక్షతన వహించారు. కార్యక్రమానికి అతిధులుగా ప్రిన్సిపాల్ జె.కె.బుచ్చయ్య, జన విజ్ఞాన వేదిక సీనీయర్ నాయకులు డాక్టర్ ఎం.రాములు, జన విజ్ఞాన వేదిక బాధ్యులు ప్రొఫెసర్ ఉమామహేశ్వర్, భూపాలపల్లి ప్రధాన కార్యదర్శి పి.రాధాకృష్ణ, చెకుముకి జిల్లా కన్వీనర్ బి.సాంభయ్య, చెకుముకి సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం కన్వీనర్ వేలల రాజు, జిల్లా ఆర్థిక కార్యదర్శి బొట్ల కుమార్ హాజరయ్యారు. ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా పాఠశాల స్థాయి, మండల, జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ మీడియం భాగంలో ప్రథమస్థానం సాధించిన తెలంగాణ ట్రైబల్ వేల్ఫేర్



రెసిడెన్షియల్ కళశాల విద్యార్థులను, సైన్స్ ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పదవ తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులు మనోధైర్యంతో పరీక్షలు రాయాలని, ఎలాంటి టెన్షన్‌కు గురి కావద్దని చెప్పారు. వేసవికాలంలో శీతల పానీయాలు సేవించడం ఆరోగ్యానికి హానికరమని, శీతల పానీయాల్లో హానికరమైన క్రిమిసంహారకాలు ప్రమాదకరమని, వీటికి బదులుగా వేసవిలో సహజ పండ్ల రసాలు సేవించాలని తెలిపారు. అనంతరం పండ్ల రసాలను సేవించడంపై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ బుచ్చయ్య మాట్లాడుతూ..గిరిపుత్రులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలుస్తున్నారని, టాలెంట్ టెస్ట్‌ల్లో కూడా అగ్రస్థానం సాధజంచడం సంతోషమని, అన్ని రంగాల్లో ముందుండాలని విద్యార్థులను కోరారు. ప్రొఫెసర్ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ.. జనవిజ్ఞాన వేదిక అందిస్తున్న సైన్స్ కిట్‌ను ఉపయోగించే విద్యార్థులలో ప్రయోగ నైపుణ్యాలన్ని పెంపొందించాలని, సైన్స్ ఉపాధ్యాయులు రాజయ్యని, ఇతర ఉపాధ్యాయులను కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ.. విద్యార్థులతో సైన్స్ పుస్తకంలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిత్య జీవితంలో అనువర్తింప జేయాలని, ప్రతి విషయాన్ని శాస్త్రీయంగా ఆలోచించి ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నర్సింగ్, కిరణ్, శ్రీకాంత్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.




## దళిత రిపోర్టర్‌పై దాడిని ఖండిస్తున్నాం

### -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్

*మల్హర్‌రావు, మార్చి 15, ప్రభాతవార్త*



ప్రజాస్వామ్య రాజ్యంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందని, నిజాలను నిర్భయంగా రాసిన దళిత విలేఖరిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ అన్నారు. గత నాలుగు రోజుల క్రితం చెన్నూరు ప్రెస్‌క్లబ్‌లో ప్రజాజ్యోతి దళిత రిపోర్టర్ కనుకుంట్ల వెంకటేష్‌పై అక్రమ బియ్యం, ఇసుక దందా చేసే వారికి వ్యతిరేఖంగా రాసినందుకు దాడికి పాల్పడడం తీవ్ర అభ్యంతరకరమని, దీన్ని దళిత సమాజం తరపున ఖండిస్తున్నామని తెలిపారు. వెంకటేష్‌పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## త్రాగునీటి ఎద్దడి నివారణకు రూ.6లక్షలు మంజూరు

### -మహాదేవపూర్ బన్సోడ రాణిబాయి-రామారావు

*కాళేశ్వరం(మహదేవపూర్), మార్చి 15, ప్రభాతవార్త*



రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బబూ వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు మహాదేవపూర్ మండలంలోని ఐదు గ్రామాలకు రూ.6లక్షలు మంజూరు చేశారని ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామంలో పైపులైన్ నిర్మాణం కోసం రూ.2లక్షలు, చంద్రుపల్లి గ్రామంలో పంపుసెట్ ఏర్పాటుకు రూ.లక్ష, మద్దులపల్లి గ్రామంలో పైపులైన్ నిర్మాణం కోసం రూ.లక్ష, మెట్‌పల్లి గ్రామంలో బోరు వేయుటకు రూ.లక్ష, యాన్కపల్లి గ్రామంలో బోర్ వేయుటకు రూ.2లక్షలు మంజూరు చేశారని ఎంపిపి పేర్కొన్నారు. త్రాగునీటి ఎద్దడి నివారణకు నిధులు మంజూరు చేసిన మంత్రి శ్రీధర్‌బాబుకు ఎంపిపి బన్సోడ రాణిబాయి-రామారావు కృతజ్ఞతలు తెలిపారు.

## సుమన్ రెడ్డిని పరామర్శించిన సరికొండ మధుసూదనా చారి

*రేగొండ, మార్చి 15, ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ నాయకులు గుర్రాల సుమన్ రెడ్డిని తెలంగాణ తొలి శాసనసభాపతి, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి పరామర్శించారు. సుమన్‌రెడ్డి ప్రమాదవశాత్తు కిందపడి చేయి విరగగా పరకాల లలిత నర్సింగ్ హోమ్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి లలిత నర్సింగ్ హక్షమ్‌కు వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందని, ఇప్పుడు ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట భారాస జిల్లా నాయకులు లెంకల రాజిరెడ్డి, మాజీ పిఏసిఎస్ ఛైర్మన్ గోపు భిక్షపతి, మాజీ ఎంపిపి ఈర్ల సదానందం, నాయకులు మడికంటి ప్రభాకర్, రత్నం రవి పాల్గొన్నారు.



## నాచారానికి నిధుల వరద

### -మంత్రి శ్రీధర్‌బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

### -పాల్గొన్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహూల్

*మల్హర్‌రావు, మార్చి 15, ప్రభాతవార్త*



మండలంలోని నాచారం గ్రామంకి పలు రోడ్ల నిర్మాణం కోసం రూ.70లక్షలు ప్రభుత్వం మంజూరు చేయడంతో సంతోషంతో గ్రామస్థులు ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. నాచారం గ్రామంలో రాజులు నుండి మల్లన్న గుట్ట వరకు రూ.15లక్షలు, గ్రామ పంచాయతీ నుండి బీసీ కాలనీ వరకు రూ.10లక్షలు, తాడువాయి రోడ్డు కోసం రూ.20లక్షలు, వాజితూ నుండి ఎస్సీ కాలనీకి వరకు రూ.10లక్షలు, వాజిత్ లింకు రోడ్డు నుండి పోచమ్మ రోడ్డు రవకు రూ.10లక్షలు, భూక్య సతీష్ ఇంటి నుండి సత్తెనపల్లి దశరథం ఇంటి వరకు రూ.5లక్షలను మంజూరు చేశారు. ప్రభుత్వం ఏర్పడిన 100రోజుల్లోనే గ్రామానికి రూ.70లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం చేపడుతున్నందుకు గ్రామస్థులు మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రాహూల్, బిరుదు దేవేందర్, నాచారం గ్రామశాఖ అధ్యక్షులు కన్నూరి రవి, బూతన కమిటీ అధ్యక్షులు కన్నూరి, యూత్ అధ్యక్షులు ఒర్రె వెంకటేష్, అశోక్, మాజీ సర్పంచ్ ఒర్రె రాజులు, మాజీ సర్పంచ్ ధరావత్ శారధ-రవి, మాజీ వార్డు సభ్యులు సప్పిడి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

*రేగొండ, మార్చి 15, ప్రభాతవార్త*



మండలంలోని రామన్న గూడెం తండా అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి, ఉపాధ్యాయులు కుసుమ వెంకటేశ్వర్లు పలకల మీద ఓం అనే అక్షరాలను పెట్టించి చిన్నారులచే దిద్దించారు. కార్యక్రమంలో జిల్లా ఛైల్డ్‌లైన్ కో-ఆర్డినేటర్ తిరుపతి, అంగన్‌వాడీ టీచర్ బుర్ర సరస్వతి, ఏఎన్ఎం సదాలక్ష్మి, ఆరోగ్య కార్యకర్త అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ధర్మసమాజ్ పార్టీ వార్షికోత్సవ వేడుకలు

*గణపురం, మార్చి 15, ప్రభాతవార్త*




మండలంలోని బుద్ధారం గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారధన్ మహరాజ్ ఆదేశాల మేరకు ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జెండా ఆవిష్కరణ, కాన్షిరాం 90వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..పూలే, అంబేడ్కర్, సాహూ మహరాజ్, కాన్షీరాం సిద్ధాంతానికి కొనసాగింపుగా, తెలంగాణ రాష్ట్రంలోని 93శాతం బిసీ, ఎస్సీ, ఎస్టీల, అగ్రకుల ప్రజాస్వామ్య వాదుల విముక్తి కోసం ధర్మసమాజ్ పార్టీని డాక్టర్ విశారదన్ మహరాజ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 93శాతం బిసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తున్న ధర్మసమాజ్ పార్టీ అని ప్రజలందరూ ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో మండల ప్రచార కమిటీ సభ్యులు కుర్రి స్వామి, మండల, గ్రామ ప్రచార కమిటీ సభ్యులు కండే రవి, కోగిల జితేందర్, పొనగంటి సతీష్, చెన్నూరి నరసింహ, ఇంజపెల్లి సాగర్, చింతల జగదీష్, వడ్డేపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులకు పాదపూజ చేసిన పది విద్యార్థులు

*రేగొండ, మార్చి 15, ప్రభాతవార్త*

వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశ్యాలలో పదవ తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. పాదపూజ అనే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వు రజిన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులంతా తమ తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన వాణి విద్యానికేతన్ పాఠశాల యజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, రాజు, భిక్షపతి, దేవేందర్, రవీందర్, ఐలయ్య, సుమన్, చైతన్య, మాలత, రాధిక, శిరోమణి, అబిధ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# వరంగల్ ఎంపి సీటుకై సీపీఐ పట్టు

**-కాంగ్రెస్ అధిష్టానంతో చర్చిస్తున్నాం...సిద్దంగా ఉండాలన్న డీ.రాజా**

**-ఢిల్లీలో సీపీఐ అగ్రనేతలను కలిసిన అభ్యర్థి బిఆర్ లెనిన్**

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:




వరంగల్ పార్లమెంట్ స్థానాన్ని సీపీఐకి కేటాయించాలని తాము గట్టిగా పట్టుబడుతున్నామని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ.రాజా తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ అధిష్టానంతో చర్చించచడం జరిగిందని, ఇండియా కూటమిలో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో ఒక్కో సీటు అడుగుతున్నామని, కాంగ్రెస్ హైకమాండ్ సానుకూలంగా స్పందించే అవకాశం ఉందని చెప్పారు. శుక్రవారం డిల్లీలోని కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో సీపీఐ జనరల్ సెక్రటరీ డీ.రాజా, సెంట్రల్ సెక్రటరీయట్ మెంబర్లు రామకృష్ణపాండా, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డిలను జిల్లాకు చెందిన సీపీఐ నాయకులతో పాటు టికెట్ ఆశిస్తున్న బిఆర్ లెనిన్ కలిశారు. ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్‌కు సంబంధించి రాష్ట్ర, జిల్లా నాయకులతో చర్చలు జరిపారు. ఇండియా కూటమి పక్షాఆన సీటు కేటాయించాల్సింఇగా గట్టిగా కోరుతున్నామని, సీటు కేటాయింపుపై కాంగ్రెస్ అదిష్టానంతో చర్చిస్తున్నట్లు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు చేసుకోవాలని డీ.రాజా సూచించారు. జాతీయ అగ్రనేతల కలిసిన వారిలో బిఆర్ లెనిన్‌తో పాటు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారథి, తదితరులు పాల్గొన్నారు.




## రోడ్లపైనే పార్కింగ్

**-జయాథియేటర్ రోడ్డులో కార్లు కూడా వెళ్లడం లేదు**

పరకాల- ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని రాజదాని టీ ప్యాలెస్‌కు వచ్చే ద్విచక్ర వాహనాలు అడ్డగోలుగా రోడ్లపైనే పార్కింగ్ చేయడంతో జయాథియేటర్ రోడ్డుకు కార్లు వెళ్లడానికి ఇబ్బందులకు గురవుతామని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కారం చేయాలని కోరుతున్నారు. బస్టాండ్ సెంటర్‌లో పాదాచారులు నడవడానికి కూడా లేకుండా ఉదయం నుండి అర్ధరాత్రి వరకు వాహనాలు పార్కిర్ చేసే ఉంటాయి. ఎన్నో సార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా పెడచెవిన పెడుతున్నారని స్థానికులు ఆరోపణలు చేస్తున్న ప్రస్తుతం మున్సిపల్ కమీషనర్, సిఐ కొత్తవారు కావడంతో వారికి గతంలో చేసిన ఫిర్యాదుల గురించి తెలువకపోవచ్చు అందువల్ల కొత్తగా వచ్చిన అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

పర్వతగిరి, మార్చి 15, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో శుక్రవారం రోజున ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు మంత్రి మండలిలో ఆమోదం తెలిపిన సందర్భంగా పర్వతగిరి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పర్వతగిరి మండల అధ్యక్షుడు దారం పూర్ణచందర్ మాట్లాడుతూ అట్టడుగున ఉన్న ఆర్యవైశ్యులను సహాయ సహకారాలు అందించడం కోసం ఈ కార్పొరేషన్ ఉపయోగపడుతుందని తెలిపారు. గత ప్రభుత్వాలు ఎన్నడు నిరుపేదల ఆర్యవైశ్యుల గుర్చి ఆలోచించలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేసిందని కొనియాడారు. ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోపే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించడం హర్షనీయమని అన్నారు. పుల్లూరు బిక్షపతి, దారం రాము, సుబ్రహ్మణ్యం, దారం సోమనాదం, దొడ్డ రమేష్, శ్రీధర్‌ప్రసాద్, దారం కృష్ణమూర్తి, దారం సోమనాదం, ధర్మిని, యాకాంబరం, సంతోష్, రవి, సత్యనారాయణ, దొడ్డ, లక్ష్మీనారాయణ, ఈగ శ్రీను, దేశ్‌రాం పాల్గొన్నారు.

## పేదల శ్రేయస్సు కొరకే కళ్యాణలక్ష్మి

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో నేడు లక్ష్మణలక్ష్మి-షాదీముబారక్ 3 కోట్ల 60 లక్షల నిధుల చెక్కులను లబ్ధిదారులకు వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అందించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదలకు వరం లాంటిదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదన్నారు. రాష్ట్రంలో అమలు చేసిన చేస్తున్న ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు, ప్రజల్లో మంచ ఆదరణ లభించిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజాసంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ తహసీల్దార్ విజయ్‌కుమార్, కాజిపేట తహసీల్దార్ బావుసింగ్, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్‌యాదవ్, మామిండ్ల రాజయ్య, మానస రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాపాలన దిశగా సీఎం రేవంత్‌రెడ్డి అడుగులు

**-ఎస్సీసెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి**

పరకాల, మార్చి 15, ప్రభాతవార్త



సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన దిశగా అడుగులు వేస్తుందని ఎస్సీసెల్ పట్టణ సెల్ పట్టణ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి అన్నారు. 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల కోసం 22500 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్నట్లుగా క్యాబినెట్ బేటీలో ప్రకటించడం హర్షణీయమన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు కేటాయించి లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చేస్తారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్లరేషన్ కాడ్డు మంజూరు, 16 బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ ఏర్పాట్ల నిర్ణయంపై సంతోషం వ్యక్తం చేశారు. ముదిరాజ్ కార్పొరేషన్, యాదవ కురుమ కార్పొరేషన్, మున్నూరు కాపు, కార్పొరేషన్, పద్మశాలి కార్పొరేషన్, పెరిక(పురగిరిక్షత్రీయ) కార్పొరేషన్ లింగాయత్ కార్పొరేషన్, మేరా కార్పొరేషన్, గంగపుత్ర కార్పొరేషన్ ఆర్థికంగా వెనుకబడిన ఈబీసీల కోసం, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు, ఆర్యవైశ్య కార్పొరేషన్, రెడ్డి కార్పొరేషన్, మాదిగ, మాదిగ ఉపకులాలకార్పొరేషన్, మాల ఉపకులాల కార్పొరేషన్, సంత్‌సేవాల్ లంబాడి కార్పొరేషన్, ఏకలవ్య కార్పొరేషన్, మహిళా సాధికారతలో భాగంగా మహిళల కోసం ఔటర్ రింగురోడ్డు చుట్టూ మహిళా రైతు బజార్లు ఏర్పాటు, గీత కార్మికుల భద్రత కోసం ప్రత్యేక చర్యలు, 2008 డీఎస్సీ అభ్యర్థులకు మినిమం పే స్కేల్(టైంస్కేల్) ఇచ్చి ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయాలు తీసుకోవడంతో సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి ప్రభాతవార్త:



గ్రేటర్ వరంగల్ పరిధిలోని ఒకటవ డివిజన్ పెగడపల్లి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాధీ ముబాకర్ చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల పట్ల ప్రత్యేక అభిమానాన్ని ప్రదర్శిస్తూ, వారికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగిస్తుందని గుర్తు చేశాడు. అనంతరం హసన్‌పర్తి మండలంలోని అనంతసాగర్ గ్రామంలో జరిగిన చెక్కు పంపిణీలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను అందజేశాడు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ అరుణకుమారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవరకొండ అనిల్, గడ్డం శివరాంప్రసాద్, పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, తంగళ్లపల్లి తిరుపతి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీవో భాగ్యలక్ష్మికి సన్మానం

పరకాల, మార్చి 15, ప్రభాతవార్త



పరకాల ఐసీడీఎస్ సీడీపీవో భాగ్యలక్ష్మిని అధికారులు సన్మానించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన వేడుకలలో సీడీపీవో భాగ్యలక్ష్మి ఉత్తమ అధికారినిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఐఏఎస్ అధికారి వాకాటి కరుణ చేతుల మీదుగా సన్మానం పొందిన సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు కార్యాలయ సిబ్బందికి ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడివో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసిన వారిని గుర్తింపు తప్పకుండా ఉంటుందని ఆమె సేవలను కొనియాడారు. మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, సూపరిండెంట్ శైలజ, ఏపీవో ఇందిర, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన

పరకాల, మార్చి 15, ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అనేది చాలా విలువైనదని దానిని ప్రతి ఒక్కరు తప్పకుండా వినియోగించుకోవాలని పరకాల ఎంపిడివో ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పరకాల మండలంలోని పాఠశాలలో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. అనంతరం ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. 18 ఏళ్లు పైబడిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. నేటి పౌరులే రేపటి నవసమాజ నిర్మాణానికి, నిర్మాతలుగా అభివృద్ధికి మార్గదర్శకులని, ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. విద్యార్థులందరు కూడా ఓటు విలువను తెలుసుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులందరు ఉన్న విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఏవీ భాస్కర్, సీఐ రవిరాజ్, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి శ్రీధర్, ఎలక్షన్ డిటిఆర్ఐ శివ, పంచాయతీ కార్యదర్శి అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# హెచ్ఐవితో జీవిస్తున్న వారిపట్ల వివక్షత చూపకూడదు

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య



ములుగు, మార్చి 15, ప్రభాతవార్త : హెచ్ఐవి రోగులపట్ల వివక్షత చూపకూడదని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య, జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నివారణ సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ హైమవతి ఆదేశాల మేరకు ములుగులో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించడం జరిగింది. దీనిపై జిల్లాలోని అన్ని ఉపకేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు జిల్లాలోని పిపి యూనిట్లు, అందులోని సిబ్బంది ఏఎన్ఎంలు, డాటా మేనేజర్ లకు హెచ్ఐవి, హెచ్ఎంఎస్ పోర్టల్ నందు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జాతీయస్థాయి లక్ష్యమైన 95,95,95 యొక్క ప్రాధాన్యతను హెచ్ఐవి యొక్క కేసులను కనుగొనడంలో అన్ని సంస్థలకు ప్రాధాన్యతను డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ స్వప్న మాధురి శిక్షకులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఆరోగ్య కార్యక్రమాలలో అతి ముఖ్యమైన రిపోర్టింగ్ సాఫ్ట్‌వేర్ హెచ్ఎంఐఎస్ ను అందరూ విధిగా నింపాలని, హెచ్ఐవి తో జీవిస్తున్న వారి పట్ల ఏ విధమైన వివక్షత చూపకూడదని, హెచ్ఐవిని ద్వేషించాలని, రోగగ్రస్తులను కాదని తెలిపారు. ములుగు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ హెచ్ఐవి, ఎయిడ్స్ మరియు లెప్రసీ డా. పోరిక రవీందర్ మాట్లాడుతూ హెచ్ఐవి రోగుల వివరాలను గోప్యంగా ఉంచాలని, వారికి ఇవ్వాల్సిన చికిత్సలను అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డా. పవన్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ డా. శ్రీకాంత్, డెమో తిరుపతయ్య, దిశా నుండి సిపిఎం జ్యోతి, డిఎండిఓ రమేష్, వైఆర్‌జి నుండి రవీందర్, పాజిటివ్ నెట్‌వర్క్ తిరుపతి, పీహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ములుగులో రూ. 22 లక్షలతో అభివృద్ధి పనులు

### రూ.8 లక్షలతో సిసి రోడ్డు పనులు
### రూ.14 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులు
### ములుగు పట్టణ అభివృద్ధే తమ లక్ష్యం
### ములుగు ఎంపీపీ గండ్రకోట సుధీర్ యాదవ్



ములుగు, మార్చి 15, ప్రభాతవార్త : ములుగు పట్టణ అభివృద్దే లక్ష్యంగా తాను ముందుకు పోతున్నానని ములుగు మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ములుగు పట్టణంలో రూ. 22 లక్షలతో పలు అభివృద్ధి పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. నేషనల్ హైవే నుండి అయ్యప్ప టెంపుల్ వరకు రూ. లక్షలు, వీవర్స్ కాలనీలో రూ. 2 లక్షలతో సిసి రోడ్డు, ములుగు పట్టణంలోని బృందావన కాలనీలో రూ. 14 లక్షల వ్యయంతో సైడ్ డ్రైనేజీ కాలువల ప్రారంభోత్సవం చేశారు. గత ప్రభుత్వం నాటి నుండి నేటి వరకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో ములుగు పట్టణాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, మాజీ ఎంపిటిసి జానమ్మ, గడ్డమీది భాస్కర్, తక్కళ్లపల్లి రామారావు, చింత రాజు చిన్న రాజు, గణేష్, శ్రీను, సంపత్ పాల్గొన్నారు.

# నిబంధనలను పాతరేస్తున్న ప్రైవేటు స్కూళ్లు

### ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జాగటి రవితేజ

ములుగు, మార్చి 15, ప్రభాతవార్త : ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది. వేసవి కాలం సమీపిస్తున్న వేళ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలకు ఒంటి పూట స్కూల్ నిర్వహించాలని నిర్ణయించిందని, అయితే ములుగు జిల్లా కేంద్రంలో మాత్రం ప్రైవేటు స్కూల్లు అరవింద, బ్రిలియంట్, సాధన, నిబంధనలు పాటించకుండా రోజంతా పాఠశాలను నిర్వహిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాగటి రవితేజ తెలిపారు. మితి మీరిన ఎండలు పెరిగిన వేళ పిల్లలు ఎండ దెబ్బ తాకి ఇబ్బందులు పాలవుతున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయిన స్పందన లేదని తెలిపారు. ఇప్పటికైన జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూళ్లపైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలు, శివకేశవ స్వామి, భైరేష్, మను తదితరులు పాల్గొన్నారు.




# నర్సాపూర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం

### పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం
### క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి
### జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బద్దం లక్ష్మారెడ్డి

వెంకటాపూర్, మార్చి 15, ప్రభాతవార్త : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అలాగే పదవ తరగతి విద్యార్థులకు తొమ్మిదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. స్వయం పాలన దినోత్సవంలో డీఈఓ గా సిహెచ్ రాజేశ్వరి, ఎంఈఓగా ప్రమోద్, ప్రధానోపాధ్యాయులుగా తరుణ్, అజయ్, దివ్య, అమూల్య, చైతన్య, సిరి, సాయి, ఫణి, కిషోర్ వ్యవహరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చక్కని సాంప్రదాయాన్ని పాటిస్తూ పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, స్థిరపడాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి మంచి మార్కులతో పదవ తరగతిలో ఉత్తీర్ణులవ్వాలని ఆయన తెలిపారు. పాఠశాలలోని 10వ విద్యార్థులు జిల్లా స్థాయిలో మంచి ర్యాంకు తీసుకురావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఠాకూర్, మంజుల, ఏళ్ల మధుసూదన్, డా. సముద్రాల శ్రీనివాసాచార్యులు, విమల, కవిత, బండారి జగదీష్, యాకయ్య, జవహర్ లాల్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి సీతక్క తనయుడి పరామర్శ

### కమలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన
### యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య



వెంకటాపూర్, మార్చి 15, ప్రభాతవార్త : వెంకటాపూర్ మండల కేంద్రానికి చెందిన ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి నానమ్మ మామిడిశెట్టి కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా మంత్రి సీతక్క తనయుడు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య మృతురాలి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సూర్య వెంట కాంగ్రెస్ పార్టీ ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, మేడారం ట్రస్టు బోర్డు డైరెక్టర్ మిల్కూరి ఐలయ్య, వెంకటాపూర్ ఎంపిటిసి జంగిలి శ్రీలత రవి, సీనియర్ నాయకులు రావుల రాజేశ్వర్ రావు, నేపాల్ రావు, లక్కీ అనిల్, చక్రపు రాజు, ఎనబోతుల రఘు, బూస గణేష్ పాల్గొన్నారు.

# ఘనంగా పోషన్ పక్వాడ్ అభియన్

### ఆత్మకూరు, మార్చి ప్రభాతవార్త

పోషన్ పక్వాడ్ అభియన్ కార్యక్రమాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గూడెప్పాడ్ గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్లో ఈ సందర్భంగా పిల్లలకు గర్భిణిలకు చిరు ధాన్యాల పై అవగాహన కల్పించారు.ఆరోగ్యవంతమైన జీవనంకు పోషక విలువలు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని అంగన్‌వాడి టీచర్లు పిల్లలకు,తల్లులకు,గర్భిణిలకు సూచించారు.ఈ కార్యమంలో అంగన్‌వాడి టీచర్లు ఉమా, రాజేశ్వరి,సునిత,అంగన్‌వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సాహితికి న్యాయం చేయలంటూ రాస్తారోకో

### వెంకటాపురం(నూగూరు),మార్చి15,ప్రభాతవార్త:




మండల పరిధిలోని ఆలుబాక గ్రామానికి చెందిన సుంకర సాహితి(26) హైదరాబాద్‌లోని చైతన్యపూరిలో తాను వసతి పొందుతున్న ప్రైవేట్ వసతిగృహంలో గురువారంనాడు ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది.ఎంబిఏ పూర్తిచేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న అమ్మాయి ఇలా ఆత్మహత్య చేసుకోవడం పట్ల తండ్రి వెంకట సుబ్బారావు పిర్యాదు మేరకు అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇక్కడ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు మరియు అతని కుమారుడు వేధింపుల వలనే సాహితి ఆత్మహత్య చేసుకుంది అంటూ వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని తగిన న్యాయం చేయాలని కోరుతూ గురువారం రాత్రి అంబులెన్స్‌తో మృతురాలి బంధువులు,గ్రామస్తులు మండల కేంద్రంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.అనంతరం శుక్రవారం నాడు మృతురాలి స్వగ్రామం అయిన ఆలుబాకలో ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులు అధికారపార్టీకి చెందినవారు కావడంలో అధికారం అండతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు అని సాహితి మృతికి కారణం అయిన వారిని శిక్షించాలని కోరుతూ మృతురాలి తల్లిదండ్రులు,బంధువులు మండల కేంద్రానికి వచ్చి ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు.సాహితికి న్యాయం చేయాలని దీనిపై మంత్రులు సీతక్క,తుమ్మల నాగేశ్వరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి సాహితిని వేధింపులకి గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు మహిళ మంత్రి ఉన్న జిల్లాలో అధికారపార్టీకి చెందిన నాయకుడు,కొడుకు వేధింపులు పాల్పడితే తన కూతురు ఆత్మహత్య చేసుకుంది అని తగిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయి అని సాటి మహిళగా మంత్రి సీతక్క ఈసంఘటనపై స్పందించి ఆరోపణలు ఎదుర్కోంటున్న వారికి శిక్షపడేలా చేయాలని తల్లి కూమారి కోరింది.గంటకు పైగా ప్రధాన రహదారిపై నినాదాలు చేస్తు రాస్తారోకో నిర్వహించడంతో భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు విషయం తెలుసుకున్న ఎస్సై రేఖ అశోక్,తహశీల్దార్ ఘటన స్థలానికి చేరుకొని కుటుంబసభ్యులతో మాట్లాడారు యువతి మృతికి కారణం అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని దీనిపై ఉన్నాతాధికారులకి నివేదిక అందజేస్తాం అని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

# తునికాకు బోనస్ వెంటనే చెల్లించాలి

**టెండర్ కాని యూనిట్లలో ప్రభుత్వమే తునికాకు సేకరించాలి**

**తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే చేపట్టాలి**

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు రవి కుమార్**

**తునికాకు బోనస్ డబ్బులు**




ఏటూర్‌నాగారం, మార్చి 15, ప్రభాతవార్త:
ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో సిపిఎంపార్టీ జిల్లా కమిటీ సమావేశం గ్యానం వాసు అ ధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవి కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో 194 తునికాకు యూనిట్లకు గాను 97 యూనిట్లు మాత్రమే ఇప్పటి వరకు టెండర్‌ల ప్రక్రియ పూర్తయిందని, టెండర్లు పూర్తి కాని యూనిట్లలో ప్రభుత్వమే తునికాకు సేకరించాలని డిమాండ్ చేశారు. తునికాకు ప్రూనింగ్ పనులను వెంటనే చేపట్టాలని ఆయన అన్నారు. ములుగు జిల్లాలో గిరిజనులు, గిరిజనేతర కూలీలు వేసవికాలం తునికాకు రెండవ పంటగా భావిస్తారని,ఒకొక్క కుటుంబం నుండి రూ 50 వేల నుండి రూ. 1 లక్ష వరకు తునికాకు సేకరణ ద్వారా లబ్ది పొందుతారని ఆయన అన్నారు. 50 ఆకుల తునికాకు కట్టకు రూ. 4 చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు బోనస్ రూ. 200 కోట్లు విడుదలైనప్పటికీ నేటికీ గ్రామాల్లో కూలీలకు బోనస్ అందలేదని వెంటనే బోనస్ చెల్లించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని యెడల తునికాకు కూలీలతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సూడి కృష్ణారెడ్డి, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, కార్యవర్గ సభ్యులు భైరెడ్డి సాంబశివ, రత్నం రాజేంధర్, కమిటీ సభ్యులు రఘుపతి, ఆదిరెడ్డి, రాజేష్, చిన్నా, సుధాకర్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధినివారణ టీకాలు

**తరిగొప్పుల, మార్చి15 ప్రభాతవార్త :**
పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మండలకేంద్రంలోని కనీలకుంట్లలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారిని ప్రియాంక మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి సోకిన పశువులు బలహీనంగా, అధిక జ్వరంతో మేత మేయకపోవడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని, దీనిని గుర్తించి రైతులు అప్రమత్తంగా ఉండాలని, నేటి నుంచి ఏప్రిల్ 12వరకు వివిధ తండాలు గ్రామాలలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది నాగరాజు, గోపాలమిత్రలు రామకృష్ణ, మహేష్, రైతులు గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



**మెరుగైన వైద్య సేవలు అందించాలి పి.శ్రీజ**

**మంగపేట మార్చి15, ప్రభాతవార్త**
మంగపేట మండల కేంద్రంలో ఉన్న ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పేషంట్‌లకు ఎటువంటి సౌకర్యాలు ఉన్నాయి, మందులు అందుబాటులో ఉన్నాయా అని శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.శ్రీజ ఆరా తీశారు. ఉద్యోగుల అటెండెన్స్ సమయపాలన గురించి విచారించారు. ఈసందర్భంగా ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వైశాలి విధుల్లో ఉండగా ప్రతీ నెల ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి అనే దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు జరిగే గదిని పరిశీలించారు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో బాగంగా రిఫ్రిజిరేటర్, టీకాలను పరిశీలించారు. చిన్న పిల్లలకు అందించే వ్యాక్సిన్‌లను పరిశీలించి 5సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు లబ్ధి దారుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేశారు. సిబ్బంది తప్పని సరిగా సమయ పాలనపాటించాలని ఆదేశించారు. అత్యవసర మందులు నిల్వ చేసుకోవాలని ఫార్మసీ స్టోర్‌ను, ఫార్మసీ నిర్వహించే స్టాక్ రిజేస్టర్‌ను తనిఖీ చేసి ఆరోగ్య మహిళా ప్రోగ్రాం నిర్వహించే విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమలాపురంలోని ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించారు. ఈసందర్భంగా ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్‌లో అందిస్తున్న సేవల గురించి మిడ్ లెవల్ హెల్త్ ప్రొ వైడర్ మౌనికను అడిగి తెలుసుకున్నారు. ఆశాలు ఎంత మంది పని చేస్తున్నారు గర్భిణీ స్త్రీలు టార్గెట్‌లు సంబందిత సేవలను అందిస్తున్నారా లేదా హెడ్ క్వార్ట్‌లో ఏఎన్‌ఎంలు ఉంటున్నారా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఔట్ పేషంట్ రికార్డ్ అటెండెన్స్ రికార్డులను పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు చికిత్స విధానాన్ని, రక్తపోటు ఉన్న వారికి హిమోగ్లోబిన్ టెస్ట్ చేస్తున్నారా చేదా బాలింతలకు అందిస్తున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు స్వప్నిత, పద్మ, సిరాజ్, ఫార్మసిస్ట్ సంధ్య, స్టాఫనర్స్ త్రివేణి, ల్యాబ్ టెక్నీషియన్ లలితా, రాణి విధుల్లో ఉన్నట్లు తెలిపారు.

# బిల్ట్ కార్మికులకు బకాయిలు ఇప్పించండి

**కలెక్టర్‌ను కలిసిన బిల్ట్ కార్మికులు**



**మంగపేట మార్చి15, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని కమలాపురం బిల్ట్‌లో పని చేసిన కార్మికులకు పూర్తి స్థాయిలో సెటిల్‌మెంట్ చేయకుండా బిల్ట్ ఫ్యాక్టరీని, కార్మికులు నివాసం ఉంటున్న కాలనీని, ఇంటెక్వెల్‌ను స్వాధీనం చేసుకుని కార్మికులను రోడ్డున పడేశారని తమకు న్యాయం చేయాలని శుక్రవారం గంపోనిగూడెంలో బిల్ట్ కార్మికులకు వారి కుటుంబ సభ్యులతో వెళ్ళి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. బిల్ట్‌ను స్వాధీనం చేసుకున్న ఫిన్‌క్విస్ట్ సంస్థ ప్రతినిధి అయిన నాయర్‌ను, సూపర్‌వైజర్ ఆరీఫ్‌ను పిలిపించి మాట్లాడిన కలెక్టర్ కార్మికులకు బకాయిలు ఉంటే వెంటనే క్లియర్ చేయాలని ఎంతమందికి పర్మినెంట్ ఆర్డర్ కాపీలు ఉన్నాయా ఉంటే వివరాలు ఇవ్వాలని కార్మికులను కోరారు. బిల్ట్ కార్మికులకు న్యాయం చేస్తానని కలెక్టర్ హామీ ఇచిన్నట్లు కార్మికులు తెలిపారు.

## ఖబ్రస్తాన్ ప్రహారిగోడ పనులు ప్రారంభం

**ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త**
ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో ఖానాపురం ఖబ్రస్థాన్ ప్రహారీగోడకు ఐదు లక్షలు మంజూరు కావడంతో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్‌రెడ్డి, మస్జిద్ సదర్‌షేక్ ముస్తఫా ఆధ్వర్యంలో ప్రహారిగోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇందులో కమిటీ అధ్యక్షులు యండి యాకూబ్ పాషా, కార్యదర్శి యండి ఖాజాపాషా, గౌరవ అధ్యక్షులు డా.గులాంబాబా, సభ్యులు యాకుబ్‌పాషా, ఉస్మాన్ అంకూష్, జానిమియా, గాలిబ్, మున్ని నజీర్, మసూద్, సలాం, హఫీజ్, చికెన్ యాకుబ్‌పాషా, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.




## పీవోను కలిసి టి.డబ్ల్యూ.టి.యు నాయకులు



**ఏటూర్‌నాగారం, మార్చి 15, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టిడబ్లూటియుటి.ఎస్) నాయకులు ఇటీవల విధుల్లో చేరిన ఏటూర్‌నాగారం ప్రాజెక్టు అధికారిణి చిత్రా మిశ్రా (ఐఎఎస్)ను శుక్రవారం మర్యాధపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు సురేంధర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజు, ములుగు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. కోటయ్య,జబ్బా రవి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు రామ్‌చందర్, సంఘ సభ్యులు నాగేశ్వరరావు, సారంగపాణి, రేవతి,చంద్రకళ, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, పాయం మీనయ్య, సీహెచ్. సమ్మయ్య, ప్రకాష్, మల్లారెడ్డి, లత తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఏఎస్‌పీగా గితె.మహేష్ బాబా సాహెబ్



**ఏటూర్‌నాగారం, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారం సబ్ డివిజన్ నూతన ఏఎస్పీగా గితె. మహేష్ బాబా సాహెబ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. 2020 ఇండియన్ పోలీస్ సర్వీస్ బ్యాచ్‌కు చెందిన గితె. మహేష్ బాబా సాహెబ్ స్వస్థలం మహారాష్ట్ర. ఇప్పటి వరకు ఏఎస్పిగా విధులు నిర్వహించిన సిరిశెట్టి సంకీర్త్ అడిషనల్ ఎస్పీగా పధోన్నతి పొంది తెలంగాణ రాష్ట్ర గవర్నర్ ఏడిసిగా బాధ్యతలు చేపట్టారు.

## వాగొడ్డుగూడెం, దోమెడ జాతరకు సూర్య

**ఘనస్వాగతం పలికిన పూజారులు**

**పూజల్లో పాల్గోన్న మంత్రి సీతక్క కుమారుడు**

**మంగపేట మార్చి15, ప్రభావార్త**
మంగపేట మండలంలో మారు మూల గ్రామాలల్లో జరుగుతున్న జాతరకు మంత్రి సీతక్క కుమారుడు, రాష్ట్ర కాంగ్రేస్ యువజన నాయకుడు ధనసరి సూర్య దోమెడ, వాగొడ్డుగూడెం గ్రామాల్లో శ్రీనాగులమ్మ, ముసలమ్మ జాతరలకు ముఖ్య అతిధిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.మంత్రి కొడుకు కావడంతో పూజారులు ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల్లో పాల్గోన్న సూర్య అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజక వర్గ, మండల, గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గోన్నారు.



# మౌలిక సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్
నెహ్రూసెంటర్,మార్చి15,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలో కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని సిపిఐ ఎం.ఎల్ న్యూడె మోక్రసి రాష్ట్ర నాయకులు మండల వెంకన్న డిమాండ్ చేశారు. శుక్రవారం కాలనీ వాసులతో కలిసి నెహ్రూసెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో ర్యాలీ నిర్వహించి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వ హించారు. అనంతరం మున్సిపల్ కమిష నర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో త్రాగునీటి సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత పది సంవత్సరాలుగా పేద ప్రజలు కాలనీలు ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారని వారికి మున్సి పల్ అధికారులు ఇంటి నెంబర్లు కేటా యిస్తామని సర్వేలు నిర్వ హించి ఇంతవరకు కేటాయించక పోవడం బాధా కరం అన్నారు. కాలనీల్లో రోడ్ల సౌకర్యం, కరెంట్, సైడ్ కాలువలు లేక తీవ్ర ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నారన్నారు. వెంటనే కాలనీల్లో మౌళిక వసతులు కల్పించా లని లేని యెడల దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ పాపయ్య,



పర్వత కోటేష్, జబ్బార్, యాకన్న, కృష్ణ, కవిత, కళ్యాణి, అనిత, కల్పన, ఉమా, జయ, లచ్చమ్మ, మంగమ్మ, వెంకటమ్మ, వేణు, సుజాత, మం జుల, హైమ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# నిషేధమా నీవెక్కడ...

మొదటి పేజి తరువాయి :

పరకాల మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిషేధంపై తూతూ మంత్రంగా చర్యలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు ఆరు నెలలకోసారి జరిమానాలు విధించడం తప్ప మున్సిపల్ అధికారుల స్పందన అక్కరకు రాని వ్యవహారంగా కొనసాగుతోంది. ప్లాస్టిక్ వాడటం వలన కలిగే నష్టాలను వ్యాపారులకు, ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులు ఎందుకు చేపట్టడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే వ్యవహారాలు అన్ని జరుగుతూ... ఉంటే ఎప్పుడో ఒకసారి మేము ఉన్నామంటూ... మున్సిపల్ అధికారులు దుకాణాలపై పడటం కొంత మందికి జరిమానాలు విధించడం సర్వసాధారణమై పోయింది. ఈ విధానంలో మార్పు రావాలి ఈ ప్రాంతము శాశ్వతంగా బాగుండాలంటే ప్రజలు భాగస్వామ్యం చాలా అవసరం మున్సిపల్ అధికారులు ప్రజల భాగస్వామ్యం చాలా అవసరం మున్సిపల్ అధికారులు ప్రజల భాగస్వామ్యాన్ని సమన్వయంతో ప్లాస్టిక్ నిషేధం గురించి ఆలోచన చేసి రోజు మున్సిపల్ పరిధిలో ప్లాస్టిక్ నిషేధం సఫలీకృతం అవుతుంది. అలా కాకుండా వ్యవహరించినట్లు అయితే ఆ వ్యవహారాలన్నీ తాత్కాళికంగా పూర్తి అవుతాయి. కానీ ఈ సమస్య శాశ్వతంగా మన నుండి దూరం కావడానికి అవకాశం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రతి దుకాణంలో ప్లాస్టిక్ అనేది అందుబాటులో ఉంటుంది. ఇలా ఇంకా నిషేధం ఉన్నట్లా లేనట్లా మున్సిపల్ అధికారులు బేరీజు వేసుకోవాల్సిన అవసరం ఉందని మున్సిపల్ పరిధిలో గుసగుసలు కొనసాగుతున్నాయి. ఎప్పుడో ఒకసారి ఈ జరిమానాలు పరంపర చూస్తే ప్రజలు నవ్వుకుంటున్న పరిస్థితి మాత్రం నెలకొంది. రాబోయే తరాలకు మన పట్టణం శాశ్వత చిరునామాగా నిలబడాలంటే పట్టణ పరిధిలోని ప్లాస్టిక్ అనేది పూర్తిగా నిషేధించబడాలి అదే రాబోయే తరాలకు బంగారు బాటగా నిలబడుతుంది. అందుకు ప్రజలకు భాగస్వామ్యం చేస్తూ... మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# పిల్లలు వృద్ధును గౌరవించాలి

## -జిల్లా సంక్షేమ శాఖ అధికారి మధురిమ

ప్రభాతవార్త- సుబేదారి:

పిల్లలు చిన్న నాటి నుండే పేదలను వయోవృద్ధులను గౌరవించడం, అలవరుచుకోవాలని హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి మధురిమ అన్నారు. శుక్రవారం కాజీపేటలో విజేత ఉన్నత పాఠశాలలో హెల్పేజ్ ఇండియా, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ సంస్థలు సంయుక్తంగా విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కుటుంబాల్లో రోజు రోజుకు అనుబంధ బాంధవ్యాలు తగ్గిపోతున్నాయని తల్లిదండ్రులు, తాత, నానమ్మ, అమ్మమ్మలతో చిన్నారులు గౌరవముగా మెలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వక్తగా పాల్గొనే హెల్పేజ్ ఇండియా ఆర్గనైజర్ శ్యామ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న నానమ్మ, తాతయ్య, అమ్మమ్మలతో గౌరవంగా, ప్రేమగా మెలగాలని, దూరంగా ఉన్నట్లయితే ఫోన్‌లో ప్రేమగా మాట్లాడుతూ తరుచు లకరించాలని అన్నారు.అలాంటి ఆర్జికనేరగాళ్ళ భారిన పడకుండా ఎలా రక్షించుకోవాలో మెళకువలు నేర్పారు. కార్యక్రమంలో





మాట్లాడిన సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ అధ్యక్షులు దామెర నర్సయ్య(రిటైర్డ్ డీఎస్పీ) మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యతో ఆటు చక్కటి సంస్కారం, వినయ విధేయతలు నేర్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బండి ప్రదీప్, ప్రిన్సిపాల్ బండి కల్పన, సీడబ్ల్యూసీ సభ్యులు కజాంపురం దామోదర్, సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి తేరాల యుగేందర్ మట్లాడుతూ కార్యక్రమంలో విద్యార్థులు తాతయ్య నాయ్మలను వారి మనుమలు, మను మరాళ్లు పూలతో పాదపూజ చేయగా పాఠశాల యాజమాన్యం శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వినియోగదారుల చట్టంపై
# అవగాహన కలిగిఉండాలి

## ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి

ములుగు, మార్చి 15, ప్రభాతవార్త :



వినియోగదారుల చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ములుగు ఆర్డీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. ములుగు జిల్లా కలెక్టరేట్‌లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం సందర్భంగా వినియోగదారుల కోసం న్యాయమైన మరియు బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు అనే థీమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వినియోగదారులు సమస్య ఉత్పన్నమైనప్పుడు ఎవరిని సంప్రదించాలో తెలియక అయోమయానికి గురవుతున్నారని, జిల్లా వినియోగదారుల ఫోరంను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై మేనేజర్ రాంపతి, లీగల్ మెట్రా లజీ అధికారి శ్రీలత, మార్కెటింగ్ శాఖ అధికారి సుచిత్ర, తహ సీల్దార్ విజయ భాస్కర్ , డిసిఐసి అధ్యక్షుడు సిహెచ్ మల్లయ్య, డిసిఐసి కోశాధికారి సంగ రంజిత్, జిల్లాలోని రేషన్ డీలర్స్, గ్యాస్ డీలర్స్, పెట్రోల్ బంక్ మరియు రైస్ మిల్లు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## డిఎస్సి ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త

షెడ్యుల్ కులాల అధ్యాయన కేంద్రం ఆధ్వర్యంలో హన్మకొండ, మహబూబాబాద్ జిల్లాలకు చెందిన 100మంది అభ్యర్థులకు ఏప్రిల్ 3వ తేదీ నుండి జూన్ 2వరకు రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధి అధికారి ఆర్.బాలరాజు శుక్రవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. శిక్షణలో ఉచిత వసతి, భోజనం సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు టిఎస్ స్టడిసర్కిల్.కో.ఇన్ వెబ్‌సైట్‌లో మార్చి 12నుండి మార్చి 26మధ్యలో దరఖాస్తు చేసుకో వాలన్నారు.

## డియంహెచ్‌వోను కలసిన డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ

మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త



మహబూబాబాద్ డియం హెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా వైద్యాధికారి కళావతిబాయిని శుక్ర వారం డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సంద ర్భంగా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందజేశారు. అనం తరం ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె వెంట ప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## బల్దియా ఏఈలకు పదోన్నతులు

వరంగల్ కార్పోరేషన్, మార్చి 15 ప్రభాతవార్త :

బల్దియాకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు కృష్ణమూరినత, అజ్మీరా శ్రీకాంత్‌లకు డిప్యూటీ ఇంజనీర్‌లుగా పదోన్నతి కల్పిస్తూ ఈఎన్‌సీ కార్యాలయం నుంచి శుక్రవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈసందర్భంగా పదోన్నతి పొందిన నేపథ్యంలో డీఈలు బల్దియా ప్రధాన కార్యాలయంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారికి అదనపు కమిషనర్ శుభాకాంక్షలు తెలియచేశారు.

# మండల ప్రజలకు త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

## గ్రామ పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులు సమన్వయంతో

మంగపేట మార్చి15, ప్రభాతవార్త

మంగపేట మండలంలోని రైతు వేదికలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని త్రాగు నీరు, విద్యుత్ సరఫరాపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అధనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) పి.శ్రీజాతో కలిసి సమిక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహిచారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 3నెలల పాటు నీటిని జాగ్రత్తగా వాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. త్రాగు నీటిని జాగ్రత్తగా వినియోగించు కోవాలని ప్రత్యేకించి త్రాగు నీటిని వృధా చేయవద్దని ఇంటిని శుభ్ర పరుచుకునేందుకు, ఇతర పనులకు మంచి నీటిని వాడొద్దని ముడి నీటిని వాడాలని పైపు లైన్లు లీకేజీ ఉన్న చోట వాటిని మరమ్మత్తులు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని అధికారులు అందరూ బాధ్యతగా పని చేయాలని కలెక్టర్ కోరారు. అవసరం ఉన్న చోట చేతి పంపులు, భోర్‌వెల్స్ ద్వారా నీటిని అందించే విదంగా ఏర్పాట్లు చేయాలన్నారు. వేసవిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందే జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్ కో అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ఎంపీడిఓ కార్యాలయంలో పోషణ పక్షంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. తల్లి గర్భం నుండి మొదలుకుని బిడ్డకు 2సంవత్సరాలు వచ్చే వరకు మంచి పోషక ఆహారం తీసుకుని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈసమావేశంలో ఆర్‌డబ్ల్యూ ఎస్‌సీ ఈ. శ్రీనివాస్, సూపర్‌డెంట్ ఆఫ్ మిషన్ భగీరథ కె.మల్లేష్, ఈఈ మాణిఖ్యరావు, మండల ప్రత్యేకాధికారి తుల రవి, డిడబ్ల్యూ స్వర్ణలత, ఎంపీడిఓ క్రిష్ట ప్రసాద్, తహశీల్దార్ బైరి వీరాస్వామి, ఎంపీఓలు, గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారులు, గ్రామ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# వినియోగదారులు చట్టాలపై అవగాహన పొందాలి

**- అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

వినియోగదారులు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన పొందినప్పుడే సమాజంలో జరిగే మోసాలను ఎదుర్కొనే శక్తి వస్తుందని రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో మినీ సమావేశ



మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్‌పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన పొందినప్పుడే మోసాలపై నియంత్రణ సాధించగ లుగుతామ న్నారు. వినియోగదారుల చైతన్యం కొరకు ప్రతి సంవత్సరం డిసెంబరు 24, మార్చి 15వ తేదీలలో సమావేశాలు ఏర్పాటు చేసి వినియోగ దారులకు సంక్రమించే హక్కులను తెలియచేస్తూ ప్రతి ఫలాలు మాత్రం అంతంత మాత్రం గానే ఉన్నాయన్నారు. ఇది కేవలం నిర్లక్ష్య ధోరణి మాత్రమేనని అభిప్రాయ పడ్డారు. విద్యార్థి దశనుండే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ధైర్యంగా మాట్లాడా లన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వ్యాపార రంగాలలో కూడా విస్తృతంగా దూసుకపోతున్నదని ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్న తరుణమని



ప్రతీ ఒక్కరూ గ్రహించాలన్నారు. ఈ సమావేశంలో ప్రధాన అంశంగా న్యాయమైన బాధ్యతా యుతమైన కృత్రిమ మేధస్సు కొరకు పక్షపాతం, పారదర్శకత, జవాబు దారితనం, గోప్యత, భద్రత వంటివి వినియోగ దారుల ఫోరం ప్రభుత్వాలను వ్యాపారం వేత్తలను వాడుకదారులను ఐక్యంగా పని చేసేందుకు ఆర్టిఫిషియల్ ఇంట లిజెన్సీని అభివృద్ధి పరిచి ఉపయో గించాలనే ఉద్దేశంతో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రవేశపెట్టడం జరిగింద న్నారు. 1986లో ప్రవేశపెట్టిన చట్టం మరింత బలోపేతం చేస్తూ నూతన వినియో గదారుల పరిరక్షణ చట్టం 2020, జూలై 20వ తేదీనుంచి అమల్లోకి వచ్చిందన్నారు. ఈ నూతన చట్టం 2019లో పలు విదాలుగా వినియోగ దారులకు రక్షణ కవచంగా ఉందని, వస్తువు కొనుగోలు ఏ రూపంలో చేసినా ఆన్‌లైన్‌లో ఆఫ్‌లైన్‌లో మల్టీ లెవల్ మార్కెటింగ్, ఈ కామర్స్, ఈ ఫైలింగ్ తదితర విధానాల ద్వారా వినియోగ దారులు వస్తువులు కొనుగోలు చేస్తే వినియోగదారునిగాన పరిగణిస్తూ నూతన చట్టం రక్షణగా నిలుస్తున్నదన్నారు. ఈ చట్టం ప్రకారం కొనుగోలు చేసిన వస్తువు విలువ కోటిరూపాయలలోపు ఉంటే జిల్లా కమిషన్ పరిధిలోను, 10కోట్ల వరకు ఐతే రాష్ట్ర కమిషన్ పరిధిలోను, 10కోట్లకు పైబడి ఉంటే నేరుగా జాతీయ కమిషన్‌లోను ఫిర్యాదు చేసి అతి తక్కువ రుసుముతో పరిష్కారం పొంద వచ్చునన్నారు. సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారిణి రోజారాణి, సివిల్‌సప్లయ్ జనరల్ మేనేజర్ ప్రసాద్, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్ డీఆర్‌డీవో మొగులప్ప, వినియోగదారుల ఫోరం అధ్యక్షుడు నవీన్ శర్మ, ఎం.జేపీ గురుకులం ప్రిన్సిపాల్ అనిత, బచ్చన్నపేట మహాత్మాజ్యోతి రావుపూలే గురుకులం విద్యార్థినిలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

వరంగల్ కార్పోరేషన్, మార్చి 15 ప్రభాతవార్త :

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటనకు బల్దియా తరపున విస్తృత ఏర్పాట్లు చేయాలని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి ఎం.రమాదేవి, బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడేలు అన్నారు. శనివారం రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి నగర పర్యటనలో భాగంగా హన్మకొండ అదాలత్ కోర్టు ప్రాంగణంలో ఏసీబీ కోర్టు, ఫోక్సో కోర్టు, ఈ-న్యాయసేవా సదన్, రికార్డ్స్ డిజిటలైజేషన్ ఛాంబర్‌ల



ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో సమర్థవంతంగా నిర్వహించుటకు ఇరువురు తగుసూచనలు చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు జడ్జి సూచనల మేరకు వేదికపైన ఫ్లోరింగ్ డెకరేషన్‌తోపాటు లైటింగ్ ఏర్పాటు, ప్రారంభోత్సవాలు జరిగే ప్రాంతంలో రెడ్ కార్పెట్ ఏర్పాటు చేయాలని, కోర్టు ఆవరణలో పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డా.రాజేష్, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ఓ శంకర్‌లింగం, హెచ్ఓ రమేష్, విద్యుత్ ఈఈ సంజయ్‌కుమార్, ఏఈ సరిత పాల్గొన్నారు.

# నింధితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త- సుబేదారి:

బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌ఝాను కోరారు. హనుమకొండలోని కమీషనరేట్ కార్యాలయం వద్ద సీపీని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు లేఖలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆ పార్టీ నాయకులు శిలాపలకాలను ధ్వంసం చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గ శాసన సభ్యుల అధికార నివాసం(క్యాంప్ ఆఫీస్) వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవం నాటి శిలాపకలాన్ని కాంగ్రెస్ శ్రేణులు ధ్వంసం చేశారని, అంతేకాకుండా ఇటీవల వడ్డేపల్లి ముదిరాజ్ వాడలో మరో శిలాపలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని తెలియ జేశారు. బిఆర్ఎస్ శ్రేణులపై కొందరు కాంగ్రెస్ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. చట్ట వ్యతిరేకమైన చర్యలు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాగా సీపీని కలిసిన వారిలో మైనార్టీ కమిషనర్ మెంబర్ దర్శన్‌సింగ్, కూడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, ఎల్లావుల లలితాయాదవ్, కార్పొరేటర్లు



ఇండ్ల నాగేశ్వర్‌రావు, బొంగు అశోక్‌యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, రంజిత్‌రావు, విజయలక్ష్మి, సురేందర్, రాజు, లోహిత, నాయకులు కుమార్‌యాదవ్, పరుశురాములు, శ్రీధర్, ప్రశాంత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మంత్రి సురేఖను కలిసిన జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్ కార్పోరేషన్, మార్చి 15 ప్రభాతవార్త :



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ (జీడబ్ల్యుఎంసీ) నూతన కమిషనర్‌గా నియమితులైన అశ్విని తానాజీ వాకడే మంత్రి కొండా సురేఖను కలిసారు. హైదరాబాద్ సచివా లయంలో అటవీ, పర్యా వరణ, దేవాదాయ, ధర్మా దాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖను శుక్రవారం జీడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. ఈసందర్భంగా గ్రేటర్ వరంగల్ ప్రగతికి కార్పోరేషన్ చేపడుతున్న కార్యక్రమాలు, అమలుచేస్తున్న ప్రణాళికలను కమిషనర్ మంత్రికి వివరించారు. మంత్రి సురేఖ కమిషనర్‌కు పలు సూచనలు చేశారు.

## వినియోగదారుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

**- అదనపు కలెక్టర్ సంధ్యారాణి**

వరంగల్ కలెక్టరేట్, మార్చి 15 ప్రభాతవార్త :




వినియోగదారుల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి అన్నారు. ప్రపంచ వినియోగదారుల దినోత్సవం పురస్కరించుకుని వరంగల్ కలెక్టరేట్‌లో శుక్రవారం వినియోగదారుల కొరకు న్యాయమైన, బాధ్యతాయుతమైన కృత్రిమ మేధస్సు అనే అంశంపై నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వినియోగదారుల హక్కుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా వినియో గదారుల హక్కుల గురించి అవగాహన కల్పించే కరపత్రాలను అదనపు కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ బి.సంధ్యారాణి, జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి ప్రవీణ్‌కుమార్, ఫుడ్ సేఫ్టీ అధికారి కృష్ణమూర్తి, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిద్దారెడ్డి, డీసీపీఏ ప్రెసిడెంట్ సుదర్శన్, ఒరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కమిటీ ప్రెసిడెంట్ దామోదర్, జనరల్ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, నందకుమార్, జిల్లాలోని రేషన్ డీలర్లు, గ్యాస్ డీలర్లు, పెట్రోల్‌బంక్, మిల్లర్స్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

**-ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి**

ప్రభాతవార్త- సుబేదారి:

డివిజన్‌లో పేరుకుపోయిన ప్రజాసమస్యలను పరిష్కరించి అభివృద్ధి పథంలో తీసుకెళ్లానని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. హనుమకొండ 49వ డివిజన్‌లో శుక్రవారం ఎమ్మెల్యే ప్రగతి నగర్ కాలనీ, నాగేంద్రనగర్లో పర్యటించి డివిజన్లో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రగతినగర్ కాలనీలో 20లక్షల నిధులతో అభివృద్ధి పనులు సీసీ రోడ్లు డ్రైన్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. అక్కడ స్థానికులు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరగా త్వరలోనే ఇళ్లపట్టాలు ఇప్పిస్తామని ఎమ్మెల్యే స్పందించి అతి త్వరలో పట్టాలు ఇస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ప్రారంభమైందని, ప్రజల అభ్యున్నతికి సంక్షేమానికి ఈ ప్రభుత్వం ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే అన్ని వర్గాల ప్రజకు సంక్షేమమే ఫలాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నాగపూరి దయాకర్, కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు నాయిని లక్ష్మారెడ్డి, రాజమల్లారెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ.నాగరాజు, కట్ట రఘుపాల్‌రెడ్డి, వంగల తిరుపతిరెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, నాగపూరి కారం బోనాల సత్యం, సయ్యద్, వి.అరుణ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## డిప్యూటీ తహసీల్దార్ జగన్‌పై దాడి



జనగామ, మార్చి15 ప్రభాతవార్త : జనగామ మండల తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ జగన్‌పై దాడిచేశారు. ఈఘటనపై వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ మండలం వడ్లకొండ గ్రామ నివాసులైన ముల్కల పోషమ్మ భర్త వెంకటయ్య పేరున వడ్లకొండ గ్రామ శివారు సర్వేనంబర్ 648/12 లో 0-20గుంటల పేరున పట్టా ఉంది. ఈ పాస్ బుక్ నెం.టి23060081162 కలదు. ఆ పాస్ బుక్ పోయిందని తన కూతురు గజసుజాతకు గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేయమని అప్లికేషన్ పెట్టినందుకు ప్రాసెస్ ప్రకారం చేసినందుకు డిప్యూటీ తహసీల్దార్ జగన్‌పై ఎమ్మార్వో కార్యాలయానికి వచ్చి తనపై భౌతిక దాడి చేయడమే కాకుండా ఆఫీస్‌కు సంబంధించిన ఫైల్స్ ధ్వంసం చేశారని, తాను ఎలాంటి తప్పు చేయకున్నా తనపై చేయి చేసుకోవడం సరైన చర్య కాదని, దీనిపై తన పై అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేస్తానని జగన్ తెలిపారు.

## ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ట్రస్టు ద్వారా విద్యార్థులకు పరీక్షప్యాడ్లు అందచేత



దేవరుప్పుల, మార్చి15 ప్రభాతవార్త : దేవరుప్పుల మండలంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ట్రస్టు ద్వారా శుక్రవారం స్థానిక దేవరుప్పుల ప్రభుత్వ పాఠశాల ప్రశాంతి విద్యానికేతన్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, జామెంట్రీ బాక్సులను జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు నల్ల శ్రీరాములు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఈనెల 18నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా పరీక్షప్యాడ్లు, జామెంట్రీ బాక్సులు అందించి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, పాండుకృష్ణ, పరిధిల భాస్కర్, వంగ దశరథ, కాడబోయిన వెంకన్న, సోమనర్సన్న, బోనగిరి యాకసామి, గుగులోతు రాజేందర్, రెడ్డి రాజుల యాకన్న, భాస్కర్, బీసీసెల్ మండల అధ్యక్షులు కాడబోయిన గణేష్, సజ్జన్‌నాయక్, ఇనుముల నాగరాజు, సురేష్, వెంకన్న, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసీల్దార్ జగన్‌పై దాడికి పాల్పడిన వారిపై కేసునమోదు

జనగామ టౌన్, మార్చి15 ప్రభాతవార్త : జనగామ డిప్యూటీ తహసీల్దార్ జగన్ విధులలో ఉండగా అతడి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా దాడిచేసిన వారిపై కేసునమోదు చేసినట్లు జనగామ ఎస్ఐ ఎం.భరత్ తెలిపారు. ఎస్ఐ భరత్ తెలిపిన వివరాల మేరకు... శుక్రవారం మధ్యాహ్నం జనగామ మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన ములకల శ్రీను, ములకల రాజు, ములకల మల్లేశ్, ములకల ఉప్పలయ్య, ములకల వెంకటయ్య ములకల నాగరాజు, ములకల తరుణ్, ములకల కరుణాకర్, ములకల అంజమ్మ, అనసూయ, ములకల పద్మ, ములకల శారద ములకల సుజాత కుటుంబ సభ్యులు అందరూ కలిసి వచ్చి డిప్యూటీ తహసీల్దార్ జగన్ విధులలో ఉండగా నేరస్తులకు సంబంధించిన వడ్లకొండలోని సర్వేనంబర్ 645/2లో గల 20గుంటల భూమిని గజ సుజాత పేరు మీదకు ఎవిధంగా మీరు రిజిస్ట్రేషన్ చేశారని డిప్యూటీ తహసీల్దార్ జగన్‌పై అసభ్య పదజాలంతో దూషిస్తూ అతని విధులకు ఆటంకపరిచి అతనిని కొట్టి కార్యాలయంలో ఉన్న ఫైల్స్‌ను చింపివేసి అతని విధులకు ఆటంకం కలిగించిన వారిపై జనగామ తహసీల్దార్ వెంకన్న ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గాలికుంటు వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలి



బచ్చన్నపేట, మార్చి15 ప్రభాతవార్త : పశువులకు సోకే గాలికుంటు వ్యాధులతో రైతులు అప్రమత్తంగా ఉండాలని జనగామ జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామంలో పశువైద్యాధికారి రామారావుతో కలిసి పశువులకు టీకాలు వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా పశువులకు టీకాలు వేయడం జరుగుతుందని, గాలికుంటు వ్యాధి పశువుల్లో వైరస్ ద్వారా వ్యాప్తి చెందే వ్యాధి సోకిన పశువులు బలహీనపడటం, 104-108డిగ్రీల జ్వరంతో నోరు, నాలుక వద్ద బొబ్బలు ఏర్పడి మేత మేయకపోవడం, చొంగకార్చడం, గిత్తలు మధ్య పుండ్లు ఏర్పడడం వంటి లక్షణాలు చూపిస్తాయని, పశువుల పాల ఉత్పత్తి తగ్గిపోవడం, కొద్దిపాటి ఎండకు కూడా రొప్పడం, చూడి పశువులు ఈసుకపోవడం, ఎద్దులలో పనిసామర్థ్యం తగ్గడం జరుగుతాయని తెలిపారు. నాలుగునెలల వయసు దాటిన ప్రతి పశువులకు టీకాలు వేయించాలన్నారు. టీకాలు వేసే అవకాశాన్ని పాడి రైతులందరూ తప్పక వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయం



బచ్చన్నపేట, మార్చి15 ప్రభాతవార్త : వాణి పాఠశాల ఉన్నత ప్రమాణాలతో స్థాపించి గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం అభినందనీయం అని జడ్పీచైర్‌పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మీ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని వాణి హైస్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీచైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలకేంద్రంలో వాణి ఉన్నత పాఠశాల గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన ఆంగ్ల విద్యను అందించడాన్ని అభినందించారు. పదవ తరగతి విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి 10జీపీఏ సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కరుని సుమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం



దేవరుప్పుల, మార్చి15 ప్రభాతవార్త : మండలంలోని జనగామ-సూర్యాపేట జాతీయ రహదారి దేవరుప్పుల ప్రధాన చౌరస్తాలో శుక్రవారం బీసీసెల్ అధ్యక్షుడు గణేష్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పోరేషన్ ప్రకటించినందుకు గాను సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు పెద్దికృష్ణమూర్తి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, సజ్జన్‌నాయక్, సీనియర్ నాయకులు ధర్మారెడ్డి, పాండుకృష్ణ, యాకన్న, అనిల్, గులాం, రసూల్, మండలపార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



పాలకుర్తి, మార్చి15 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో ఈరవెన్ను గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పార్టీ అధ్యక్షుడు బిర్రు సోమేశ్వర్ అన్నారు. ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని ఈరవెన్ను గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వందరోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి పార్టీ కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమన్న, మాజీ ఎంపీటీసీ సింగిరెడ్డి సత్తిరెడ్డి, పొన్నాల రవి, కోమురాజు సోమనన, కూన భాస్కర్‌రెడ్డి, ముస్కు కేశవులు, ప్రభాకర్, మదార్, రమేష్, ఐలయ్య, మహేందర్, సురేష్, మల్లేశ్, ఎల్లాస్వామి, బాబు, అశోక్, జానీ, రియాజ్,భీమయ్య పాల్గొన్నారు.

## శ్మశాన వాటిక సీసీరోడ్డుకు శంకుస్థాపన



పాలకుర్తి, మార్చి15 ప్రభాతవార్త : పాలకుర్తి మండలకేంద్రంలో గూడూరు గ్రామంలో శ్మశాన వాటిక సీసీరోడ్డును కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు బిల్లి దేవేందర్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు కోదూరు మురళీధర్‌రెడ్డి సీనియర్ నాయకులు లక్ష్మీపతి, మాజీసర్పంచ్ మాచర్ల పుల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ అనుముల మహేందర్, యూత్ అధ్యక్షులు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎండుతున్న పంటలకు నీళ్లు ఇవ్వాలని ధర్నా



బచ్చన్నపేట, మార్చి15 ప్రభాతవార్త : నియోజకవర్గంలో పంటపొలాలు ఎండిపోతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని, ఎండుతున్న పంటలకు నీళ్లు ఇవ్వాలని రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రమణారెడ్డి అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసి నియోజక వర్గంలోని అన్ని చెరువులు నింపుతూ యాసంగి పంట పొలాలకు నీరు అందించాలని లేనియెడల పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పెద్దఎత్తున ధర్నా, రాస్తారోకో నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్ పూర్ణచందర్, ఎంపీటీసీ కర్నాల వేణుగోపాల్, మాజీసర్పంచ్ మల్లారెడ్డి, కనకయ్య, బాలరాజు, మహేందర్‌రెడ్డి, అజీమ్, సిద్దిరాంరెడ్డి, కృష్ణంరాజు, కైసర్, కరుణాకర్‌రెడ్డి, సిదానదరెడ్డి, వేణు పాల్గొన్నారు.

## అండర్ డ్రైనేజీ పనులకు భూమిపూజ

బచ్చన్నపేట, మార్చి15 ప్రభాతవార్త : మండలకేంద్రంలో రూ.3.50లక్షల ఎంపీటీసీ నిధులతో అండర్ డ్రైనేజీ పనులకు శుక్రవారం ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలకిషన్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్లలో ఉన్న ప్రభుత్వం ఎంపీటీసీలకు ఎలాంటి నిధులు కేటాయించలేదని, నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపీటీసీలను ఆర్థికంగా ఆదుకోవడంలో భాగంగానే ఈ పనులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోనే సంక్షేమ ఫలాలు అందరికి అందుతాయని తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు మహాత్మాచారి, మోహన్‌రెడ్డి, మహేందర్, నరసింహారావు, యూసుఫ్, కృష్ణంరాజు, రమేష్, సిద్దులు, యాదగిరి, బుచ్చిరాజు, రాజయ్య, రామకృష్ణ, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

# ఈ రహదారికి మోక్షం ఎప్పుడు

**-పట్టించుకోని పాలకులు**

**-ఇబ్బంది పడుతున్న ప్రజలు**

**-ఏళ్ల తరబడి నెరవేరని కళ**

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం రవాణా సౌకర్యాన్ని మెరుగు పరచడం కోసం ప్రతిష్ఠాత్మకంగా అన్ని చోట్ల పక్కా రహదారులను నిర్మించే ప్రక్రియ చేపట్టినప్పటికీ కొంత మంది అధికారులు పాలకుల నిర్లక్ష్యంతో రహదారులు పక్కారహదారులకు నోచుకోకుండా అధ్వానంగా కనిపిస్తున్నాయి. ఇలాంటి సంఘటన మండలంలోని మైసంపల్లి శివారు నుండి ఆత్మకూరు మండలం నీరుకుల్ల వెళ్లే ప్రధాన రహదారి నాటి కాకతీయుల కాలంలో ఏర్పాటు చేసిందని ఇక్కడి ప్రజలు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో ఈ రహదారి వెంట వెళ్లడానికి ఇరు



గ్రామాలు పరిసర గ్రామాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మైసంపల్లి సమీపంలోని రెండు చోట్ల చిన్నపాటి వంతెనను నిర్మించాల్సి ఉండగా మరోచోట లోలెవల్ కాజ్వే ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ ప్రాంతం నర్సంపేట నియోజకవర్గంలో ఉండగా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం, నీరుకుల్ల సమీపంలోని గతంలో ఉన్న వాగుపై భారీ వంతెన నిర్మించారు. నియోజకవర్గ పరిధిలోని వంతెనలు నిర్మించక పోవడంతో ఈ రహదారి గుంతలు బురదమయంగా మారి తరుచు ఈ దారి వెంట నడవటానికి వీలు లేకుండా ఉండటంతో పాటు వాహనాలు వెళ్లాలంటే నరకయాతన పడాల్సిందే అని సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై సంబంధిత అధికారులు పాలకులు, దృష్టి పెట్టకపోవడంతో ఏళ్ల గడిచినా రహదారి అవుతుందనే కళ నెరవేరడం లేదని వారు వాపోతున్నారు. ఈ రహదారి పక్కా రహదారిగా మారి ప్రజల సౌకర్యం తీరేదెప్పుడు దీనికి మోక్షం ఎప్పుడు అని పరిసర గ్రామాల ప్రజలు పేర్కొన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ఈ రహదారి సమస్యపై దృష్టి పెట్టి పక్కా రహదారి ఏర్పాటు చేయడంతో పాటు అవసరం ఉన్నచోట వంతెన నిర్మించి ప్రజలకు సౌకర్యం కల్పించాలని సమీప గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## మెపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పెండ్యాల మధు ఎన్నిక

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల మధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మధుకు ఎన్నిక నియామకపత్రాన్ని శుక్రవారం మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొట్లపల్లి సంజీవన్ కుమార్ ముదిరాజ్‌ల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.... మెపా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ముదిరాజ్ జాతి అభివృద్ధి, ఐక్యత కోసం అందరినీ కలుపుకొని ముందుకు వెళ్తానన్నారు. రిజర్వేషన్ సాధన కోసం కలిసి కట్టుగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేస్తానని అందుకోసం ఐక్య ఉద్యమాలు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మెపా జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్, డివిజన్ కన్వీనర్ పెండ్యాల ముదిరాజ్, సభ్యులు పిట్టల కుమారస్వామి, నగేష్, అశోక్ పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఒంటిపూట బడులు

నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త



ఎట్టకేలకు రాష్ట్ర విద్యాశాఖ ఒంటిపూట బడుల కార్యక్రమానికి పచ్చజెండా ఊపింది. ఈ నేపథ్యంలో శుక్రవారం నుండి వచ్చే నెల(ఏప్రిల్) 23 వరకు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఈ ఒంటిపూట బడులు కొనసాగుతాయని అధికారులు పేర్కొన్నారు. మరోపక్క రోజు రోజుకు వేసవి తీవ్రత పెరగడంతో విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా ఈ ఒంటిపూట బడులను నడిపేందుకు సుముఖత చూపింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ నేడు సైతం ఒంటిపూట బళ్ళ ప్రారంభంపై విద్యార్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు, ఇంకోపక్క ఒంటిపూట బడులు నిర్వహించే క్రమంలో విద్యాశాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ఒంటిపూట బడులు ప్రారంభం కావడంతో విద్యార్థులు ఉదయం 7.30 గంటలకే పాఠశాల ప్రాంగణంలో హాజరయ్యారు. ఉపాధ్యాయులు సైతం పాఠశాల ప్రాంగణంలో సమయపాలన పాటించి ఉదయం 7:30 గంటలకే అందుబాటులో ఉన్నారు. వేసవి తీవ్రతతో పాటు అధిక ఉష్ణోగ్రతలతో జరిగే అనారోగ్య పరిస్థితులపై విద్యార్థులకు ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నారు. పాఠశాలల్లోని మంచినీటి ఏర్పాటు చేయడంతో పాటు అప్పుడప్పుడు ప్రభుత్వం వైద్యాధికారులచే వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు.

## జ్యోతిష్య వాస్తుబ్రహ్మ శ్రవణ్‌కుమార్‌కు సత్కారం

నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త



జిల్లా కన్జ్యూమర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వినియోగదారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రావణ్ కుమార్ ఎన్ఎస్ఎల్వ్ ఆస్ట్రో, ఆర్యన్ ఆస్ట్రాలజికల్ రిసర్చ్ సెంటర్ నుండి జ్యోతిష్యవాస్తు బ్రహ్మ పేరిట సత్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం వరంగల్‌లో సత్కరించారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించిన అనంతరం హనుమకొండ వరంగల్ డిసిఐసి అధ్యక్షులు ప్రొఫెసర్ డా.రథన్‌సింగ్‌ఠాకూర్, గిరగాని సుదర్శన్‌గౌడ్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బండ కాళిదాస్, చేరాల సర్వేశం, నాగెల్లి సారంగం, మైస వసంత తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమ ప్రతినిధిగా, వివిధ దశలలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సామాజిక ఆధ్యాత్మిక రంగాలలో శ్రమిస్తున్న శ్రావణ్‌కుమార్‌కు ఈ సత్కారం లభించడం అభినందనీ యమన్నారు. శ్రావణ్‌కుమార్ జ్యోతిష్య వాస్తు రంగాలలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.

## ఉద్యోగస్తులకు బదిలీలు తప్పవు

ఖానాపురం, మార్చి 15, ప్రభాతవార్త



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగంలోనే భాగంగానే బదిలీలు ఉంటాయని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. మండలంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం బదిలీపై వెళ్లిన ఎంపిడివో సుమన వాణి వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఎంపిడివో సుమనవాణి మండలానికి ఎంతగానో కృషి చేసిందని అన్నారు. ఉద్యోగస్తులు అందరు ఎక్కడికి వెళ్లినా అంకిత భావంతో పనిచేయాలని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మానవ మనుగడ కోసం మొక్కలు పెంచాలి

**-పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి**

**-వనసేవకులు వన నర్సరీలను బాగా చూసుకోవాలి**

దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త

మానవ మనుగడ కోసం మొక్కలను పెంచి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని ఎంపిడివో డా.అరుంధతి అన్నారు. మండలంలోని మహ్మదాపురం, గొల్లపల్లి గ్రామాల్లో శుక్రవారం వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. మానవ మనుగడ కోసం మొక్కలను నాటి రక్షించుకోవాలన్నారు. అనంతరం ఎన్ని రకాల మొక్కలను నాటారో వివరాలను అడిగి తెలుసుకున్నారు. వన సేవకులు వన నర్సరీలను మొక్కలను చావకుండా రక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సతీష్‌కుమార్ దిలీప్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## మద్యం సేవించిన డ్రైవర్‌కు రెండు రోజుల జైలు శిక్ష

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త

మద్యం సేవించి పాఠశాల బస్సు నడిపిన డ్రైవర్‌కు రెండు రోజులు జైలు శిక్ష విధించినట్లు ఎస్ఐ గూడ అరుణ్ తెలిపారు. రెండు రోజుల క్రితం వాహనాల తనిఖీలో భాగంగా పలువురికి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్ధారణ పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా నర్సంపేటలోని ఓ ప్రైవేటు పాఠశాల బస్ డ్రైవర్ ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామ నివాసి అయిన నల్లగుంట్ల కుమారస్వామి మద్యం సేవించి వాహనం నడిపారన్నారు. దీనిపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామన్నారు. కాగా నర్సంపేట మున్సిఫ్‌కోర్టు సెకండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఏ.వెంకటేశం శుక్రవారం తీర్పు ఇవ్వడం జరిగిందన్నారు. సదరు వ్యక్తికి నగదు రూపాయలు 500 జరిమానతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందన్నారు. వెంటనే అతనిని మహబూబాబాద్ జైలుకు తరలించడం జరిగిందన్నారు. అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో ఐదుగురికి రూ.6వేల జరిమాన విధించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. చట్టాలు కఠినంగా ఉన్నందున తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు.

## భయాన్ని వీడి ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలి

చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త



విద్యార్థులు పదో తరగతి వార్షికల పట్ల ఎలాంటి భయబ్రాంతులకు గురి కాకుండా ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవాలని సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కందిగోపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సిద్ధార్థ గురుకులంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు పరీక్షా సమాగ్రిని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుల పట్ల నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. 10/10 జీపిఏ సాధించే విధంగా విద్యార్థులు పరీక్షలు రాయాలన్నారు. చదువులలో రాణించి ఉన్నతంగా ఎదగాలని సూచించారు. ప్రిన్సిపాల్ అందెం కరుణాకర్‌రెడ్డి, మేడి రమేష్‌గౌడ్, వల్ల వేణు, దామెర గణేష్, కృష్ణమోహన్, వెంకటేశ్వర్లు, వైనాల రాజు, కొటేశ్వర్, బాలరాజు, మేకల విష్ణు, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో మంచినీటి సమస్య ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవు

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే అధికారులపై చర్యలు తప్పవని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా హెచ్చరించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్‌లో మండల ప్రత్యేకాధికారులు, ఎంపిడిఓలు, ఆర్‌డబ్ల్యుఎస్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులతో వేసవిలో మంచినీటి సమస్య నివారణ చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. .గ్రామ పంచాయతీలో నీటి సరఫరాపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో మంచినీటి సమస్య పరిష్కారానికి బోరు బావులు, హ్యాండ్ పంప్స్, పైపులైను ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా 3కోట్ల91లక్షల రూపాయల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామాలలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను, హ్యాండ్ పంపులను, తక్షణమే మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ఇప్పటికే గ్రామస్థాయిలో మంచినటీ సమస్యను గుర్తించి నివేదికలు అందజేయాలని, అన్ని మండలాలలోని ఎంపిడిఓలను ఆదేశించినప్పటికీ కొన్ని మండలాల ఎంపిడిఓలు జాప్యం వహించారని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాలలో మంచినటీ సమస్య ఏర్పడితే సంబంధజత ఎంపిడిఓ పూర్తి బాధ్యత ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. మంచినీటి సమస్యలపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించిన మలహర్ మండల ఎంపిడిఓకు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని జడ్పీ సిఈఓకు సూచించారు. శుక్రవారం వరకు 82గ్రామ పంచాయతీల నుండి పూర్తిస్థాయిలో నివేదికలు అందలేదని సంబంధిత కార్యదర్శులకు వెంటనే షోకాజన నోటీస్ జారీ చేసి వివరణ అందజేయాలని ఎంపిడిఓలను ఆదేశించారు. గ్రామాలలోని ప్రతి ఇంటికి కొరత లేకుండా నీరు అందించాల్సిన బాధ్యత ఎంపిడిఓలపై ఉందని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించి నివేదికలు అందజేయాలని, తప్పుడు నివేదికలు అందించనట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంజూరు చేసిన నిధులతో చేపట్టిన మరమ్మత్తులు, పనులకు ఖర్చు చేసిన నిధుల యొక్క నివేదికలు మండల ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ, ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు ధృవీకరణ నివేదికలు అందజేయాలని చెప్పారు. నిధులు మంజూరుపై చేపట్టాల్సిన పనులపై సమగ్ర కార్యాచరణ ఉండాలని ఆయన తెలిపారు. చేపట్టిన పనులకు తప్పక ఎంబి రికార్డులను నమోదు చేయాలని, చెల్లించిన నిధులు, చెల్లించాల్సిన నిధులపై సమగ్ర నివేదికలు అందజేయాలని పనుల పురోగతిని నిరంతర పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు.

నామమాత్రంగా మరమ్మత్తులు చేస్తే కఠిన చర్యలు తప్పవని మరమ్మత్తులు తదుపరి ఎలాంటి మంచినీటి సమస్య రావొద్దని ఆయన స్పష్టం చేశారు. గ్రామాలలో నూతన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణం సమయంలో పైపులైన్లు పగిలిపోయి లీకేజీలు ఏర్పడే అవకాశం ఉందని కాబట్టి సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పనులను అధికారులు పర్యవేక్షిస్తూ ఉండాలని అన్నారు. నాణ్యమైన పైపులు ఇతర సామాగ్రిని ఉపయోగించి మరమ్మతులు చేపట్టాలన్నారు. గ్రామాలలో మంచినీటి సమస్య వస్తే సకాలంలో స్పందించేందుకు గ్రామస్తులకు ఫోన్ ద్వారా అందుబాటులో ఉండాలన్నారు. అన్ని ప్రభుత్వ, సంక్షేమ వసతి గృహాల్లో మంచినీటి సౌకర్యం కల్పనకు చర్యలు చేపట్టాలని చెప్పారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పున:ప్రారంభం నాటొకి మంచినీరు అందించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఎంపడిఓలను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నిర్మల, సిఇపిఓ శామ్యూల్, డిపిఓ నారాయణ రావు, ఉద్యానవన అధికారి సంజీవరావు, విద్యుత్ శాఖ ఎస్‌ఈ మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.




# మల్హార్ ఎంపిడిఓకు షోకాజ్ నోటీసు..!

## -జడ్పీ సిఈఓను ఆదేశించిన జిల్లా కలెక్టర్

మల్హార్‌రావు, మార్చి 15, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్‌రావు మండల ఎంపిడిఓ శ్యాంసుందర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జడ్పీ సిఈఓ విజయలక్ష్మికి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా శుక్రవారం ఆదేశించారు. మంచినీటి సమస్యలపై నివేదికలు అందజేయడంలో జాప్యం వహించినందుకు గాను బాధ్యతగా షోకాజ్ నోటీసులు ఇవ్వాలని సిఈఓను ఆదేశించినట్లు తెలిపారు.

# గాలికుంటు నివారణ టీకాలు..

## -95పశువులకు టీకాలు వేసినట్లు వెల్లడి

మహాముత్తారం, మార్చి 15, ప్రభాతవార్త



మహాముత్తారం మండలంలో గాలికుంటు నివారణ టీకాలను వేయడం జరుగుతుందని పశువైద్య సిబ్బంది తెలిపారు. శుక్రవారం మహాముత్తారం గ్రామంలో 95పశువులకు టీకాలు వేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, సారయ్య(పశుమిత్ర) పాల్గొన్నారు.

# గీత కార్పొరేషన్‌ను ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి

## -మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్‌గౌడ్

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమం కోసం గీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ తెలిపారు. నర్సంపేట మండల సర్వాపురం గ్రామంలో మోకుదెబ్బ జిల్లా కమిటీ సమావేశం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన రమేష్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 16 కులాలకు కార్పొరేషన్‌లు, సొసైటీలను ఏర్పాటు చేసిందన్నారు. గౌడ సామాజిక వర్గానికి ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ముందుకు తీసుకెళ్లడానికి గీత కార్పొరేషన్ ఏర్పాటు వల్ల సాధ్యమౌతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం గౌడ కుస్తులకు మోసం చేసినట్లుగానే ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మ్యానిఫేస్టోలో ప్రకటించిన విధంగా హామీలు అమలు చేయాలన్నారు. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ పేరు పెడతామని ప్రకటించిన ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్పొరేషన్ ఏర్పాటు చేసి, చైర్మన్‌ను నియమించి, 5వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్, మహారాజ్, విగ్రహం ఏర్పాటు చేయాలని రమేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్‌గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్‌గౌడ్, శీలం వీరన్నగౌడ్, మద్దెల సాంబయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జులూరి హరిప్రసాద్‌గౌడ్, నాతి శోభన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయురాలు సంగీతను సన్మానిస్తున్న వివిధ సంఘాల నాయకులు

## పిఆర్‌టియు తెలంగాణ అధ్యక్షురాలుకు ఘన సన్మానం

నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త

పిఆర్‌టియు తెలంగాణ ఉపాధ్యాయ శాఖ జిల్లా అధ్యక్షురాలుగా మండలంలోని ముచ్చింపులతండా ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న కొలిపాక సంగీతను ఆ సంఘం రాష్ట్ర శాఖ ఏకగ్రీవంగా నియమించింది. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని ముచ్చింపుల తండా ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఏబిఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయురాలు సంగీతను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏబిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని మండలాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు పిఆర్‌టియు తెలంగాణ సంఘం ద్వారా మెరుగైన విద్య అందించడంతో పాటు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు అనంతరం ఉపాధ్యాయురాలు సంగీత మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర శాఖ వరంగల్ జిల్లా అధ్యక్షురాలుగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం అభినందనీయమని తన ఎంపికకు సహకరించిన ఆత్మీయులు అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలపడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజేత, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, స్థానిక పంచాయతీ కార్యదర్శి అనిల్, వివిధ సంఘాల నాయకులు జాటోతు సాంబయ్య, భద్రయ్య, ప్రశాంత్ మొగిలయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి చిత్రపటానికి పద్మశాలీల పాలాభిషేకం

నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త



మొట్టమొదటిసారిగా తెలంగాణలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు గాను వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణాఇకి చెందిన పద్మశాలీలు అంబేద్కర్ సెంటర్ నందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పెండెం శివానంద్ మాట్లాడుతూ పద్మశాలీల కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా అసంఘటిత కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బాల్నె బాల్‌లింగం, అందె వెంకటేశ్వర్లు, రచ్చ శ్రీనివాస్, గాజుల రమేషన, మార్కండేయ కాలనీ కార్యదర్శి బాల్నె సుభాష్, కూచన నవీందర్, మనోమర్, టాక రాజు, చిందం ప్రశాంత్, జడల శ్రీనివాస్, సామల ప్రశాంత్, కోట పురుషోత్తం, రవీందర్, బలబద్ర శ్రీనివాస్, రామాజగన్, మల్లేషం, కూచన ప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి

నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త

నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామంలో నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో గ్రామంలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. నర్సంపేట పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, వెంకటాపురం గ్రామ పార్టీ నాయకులు వరంగల బాబు, సుంక వాసుదేవ్, సురేష్, నరేందర్, వీరన్న, ప్రశాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రిశూల స్నానం

**కురవి,మార్చి15,ప్రభాతవార్త**

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం త్రిశూల స్నానాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున ఉదయం 5గంటలకు దోపోత్సవం, ఉదయం 9గంటలకు వసంతోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. దోపోత్సవ కార్యక్రమాన్ని స్థానిక శివాలయ సమీపంలోని పూజారులు తాటికొండ పుణ్యమూర్తి, అభిలాష్‌లు శాస్త్రోయుక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. 7రోజుల ఫెడరల్ పూర్తి అయిన సందర్భంగా స్వామివారిని, అమ్మవారిని రాత్రి నిదురించిన సమయంలో స్వామివారి ఆభరణాలను ఎత్తుకపోవడానికి ప్రయత్నించిన దొంగను పట్టుకొని దోపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దొరికిన దొంగకు శాలువాతో



సత్కరించారు. అనంతరం కురవి పెద్దచెరువులో త్రిశూల స్నానాన్ని ఆచరింపచేశారు. సాయంత్రం 7గంటలకు అమ్మవారి, స్వామివారి విగ్రహాల చుట్టూ రకరకాల వాయిద్యాలతో ఏకాంత సేవలను నిర్వహించారు. అనంతరం నాగవెల్లి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వంశపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, అభిలాష్, విజయ్‌కుమార్, తేజ శర్మ, పుణ్యమూర్తి, శివుడు, శ్రీనివాసులు, ఆలయ ఈవో సత్యనారాయణ, చైర్మన్ రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, ఉప్పలయ్య, సత్యనారాయణ, ఆలయ సిబ్బంది రవి, జగన్, జితేందర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఇష్టంతో చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు

**మరిపెడ,మార్చి15,ప్రభాతవార్త**



విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వాసవి క్లబ్ మరిపెడ మండల అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న అన్నారు. శుక్రవారం మండలంలోని వీరారం గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు వెళ్లాలన్నారు. చెడుమార్గాలకు దూరంగా ఉంటూ మంచి మార్గాలను ఎంచుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పెరు తీసుకరావాలన్నారు. సెక్రటరి ఉల్లి విజయ్‌కుమార్, కోశాధికారి వంగవీటి కిరణ్, ఉల్లి శ్రీనివాస్, రీజియన్ చైర్మన్ వంగవీటి భద్రయ్య, సుభద్ర, జోన్ చైర్మన్ ఉప్పల రాంబాబు, సంకా నాగయ్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుగ్మతల దినోత్సవం

**కురవి,మార్చి15,ప్రభాతవార్త**



కురవి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఆర్‌బిఎస్‌కె డోర్నకల్ టీం బి ఆధ్వర్యంలో శుక్రవారం రుగ్మతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విరాజిత మాట్లాడుతూ చిన్నపిల్లల్లో పుట్టుకతో వచ్చే రుగ్మతలను గుర్తించే విధంగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో ఉండే కుటుంబ సభ్యులకు ఆశావర్కర్లు, అంగన్వాడిలు వారికి పూర్తి సహకారం అందించాలన్నారు. పిల్లలకు పుట్టుకతో ఏర్పడే దృష్టిలోపం, గ్రహనమొర్రి, డౌన్ సింద్రోమ్, వంకర కాళ్లు, గుండె సంబందిత వ్యాదులు, వినికిడి లోపం, రిటైనోపతి లాంటి లోపాలను గుర్తిచి ఆర్‌బిఎస్‌కె వారికి పంపించి వారి ద్వారా డిఈఐసికి పంపించి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చికిత్స చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సుమతి, వసుమతి, ఫార్మాసిస్ట్ సౌమ్యకుమారి, ఏఎన్ఎం శాంకరి లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎం నసీమా, ఆశాలు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మతోన్మాదులు మళ్లీవస్తే రాజ్యాంగం రద్దు ఖాయం

**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త**

మతోన్మాదులు మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగం రద్దు చేయడం ఖాయమని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక పెరుమాళ్ల జగన్నాధం భవన్‌లో జిల్లా ఉపాధ్యక్షుడు చింత ఎల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేండ్ల పాలనలో దళితులపై దాడులు, మహిళలపై వేదింపులు, అత్యాచారాలు, గ్యాంగ్‌రేప్‌లు, విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్ జనజాతరలను ఏప్రిల్ నెల మొత్తం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని కవులు, కళాకారులు, మేధావులు, బలహీన వర్గాలు అధిక సంఖ్యలో ఈ జాతరలోపాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, బానోత్ వెంకన్ననాయక్, హరినాయక్, జిన్న లచ్చయ్య, యాకుబ్, మహేందర్, ఆనంద్, ధైద సురేందర్ పాల్గొన్నారు.




## ఆదివాసి కాంగ్రెస్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా వెంకట్‌నాయక్

**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త**



ఆదివాసి కాంగ్రెస్ మహబూబాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా గుగులోతు వెంకట్‌నాయక్ నియామకం అయ్యారు. టిపిసిసి ఆదివారి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా పనిచేస్తున్న గుగులోతు వెంకట్‌నాయక్‌ను ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ మూగే, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ అనుమతితో తెలంగాణ కాంగ్రెస్ ఆదివాసి రాష్ట్ర చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ నియమించారు. ఈ మేరకు తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్, రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, వెన్నం శ్రీకాంత్‌రెడ్డి, చుక్కల ఉదయ్‌చందర్‌లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ విజయానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. జిల్లాలో పర్యటించి ఆదివాసిలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బలరాంనాయక్ అత్యధిక మెజార్టీతో గెలిచే విధంగా అహర్నిశలు కృషిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో పార్టీకి అండగా ఉండగా నామీద నమ్మకంతో నాకు అప్పగించిన ఈ పదవికి వన్నెతెచ్చే విధంగా పనిచేస్తానని హామి ఇచ్చారు.

## వైశ్య కార్పోరేషన్ ఏర్పాటుపై హర్షం

**-రేవంత్, శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం**


**కాటారం, మార్చి 15, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కాటారం మండలకేంద్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిటీసీ-3, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడీ మహేశ్వరి-రమేష్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దేవునూరి సదానందం, దారం నగేష్ కుమార్, పడకంటి ప్రకాష్, ఎంఎల్ఎన్ మూర్తి, అల్లాడి శ్రీనివాస్, సామ బాలచందర్, కముటాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## కురవి యాదవసంఘం అధ్యక్షునిగా జంగిలి హరిప్రసాద్

**కురవి,మార్చి15,ప్రభాతవార్త**



కురవి మండల తెలంగాణ యాదవ మహాసభ అధ్యక్షునిగా జంగిలి హరిప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శిగా పడాల మల్లయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శనివారం సంఘం జిల్లా అధ్యక్షుడు సూత్రపు రాజుయాదవ్ వారికి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యాదవ జాతి అభివృద్ధి కోసం పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క యాదవునిపై ఉందన్నారు. ఐకమత్యంతోనే జాతి ఉనికిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మండలంలో యాదవ సంఘం భవనాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్క యాదవ ఓటరు పాల్గొని రాజకీయాల్లో మార్పుకోసం కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి బాబురావు, టివైఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాకేష్‌యాదవ్, వేణుమాధవ్, పెద్దబోయిన రవి, నద్దునూరి లింగయ్య, ఎల్లావుల ఉపేందర్, కొండా లింగన్న, భద్రయ్య, బిక్షం, వీరన్న, సురేష్, ఉపేందర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## డియంహెచ్‌వోను సన్మానించిన ఉద్యోగ సంఘం నాయకులు

**మహబూబాబాద్,మార్చి15,ప్రభాతవార్త**



మహబూబాబాద్ జిల్లా డియంహెచ్‌వోగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కళావతిబాయిని శుక్రవారం జిల్లా ప్రజా ఆరోగ్య, వైద్య ఉద్యోగుల సంఘం శాఖ జిల్లా అధ్యక్షుడు ఒబిలిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎవరి పనులు వారు చేస్తూ సమయపాలన పాటిస్తూ అన్ని విభాగాల్లో టార్గెట్లు, అచివ్‌మెంట్లు చేస్తూ మహబూబాబాద్ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలుపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొప్పు ప్రసాద్, రవీందర్, మహేందర్‌రెడ్డి, రాజు, ఫైముద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడి మెటీరియల్ పంపిణీ



ఇనుగుర్తి,మార్చి 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జడ్పీఎస్ఎస్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలకు సంబందించిన ప్యాడులు,పెన్నులను బొబ్బిలి మహేందర్‌రెడ్డి బహుకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పరీక్షల్లో ప్రతిభ కనపర్చి మొదటి ర్యాంక్ తెచ్చుకున్న విద్యార్థులకు ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం రూ.2వేల నగదు బహుమతి అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం జె రాపారాణితోపాటు ఉపాద్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రేస్‌తోనే అభివృద్ధి సాధ్యం



ఇనుగుర్తి, మార్చి 15, ప్రభాతవార్త

కాంగ్రేస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని,ప్రభుత్వం ఎర్పడిన 100రొజుల్లోనే తండాలకు సిసిరోడ్లను వేస్తుందని పార్టీ జిల్లా ప్రచార కోఆర్డీనేటర్ బైరి అశోక్,గ్రామపార్టీ అధ్యక్షులు గుగులోతు శంకర్ అన్నారు.శుక్రవారం ఈ మేరకు గ్రామస్తులతో కలిసి ఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి చేపడుతున్న సిసి రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లలిత,మాజీ సర్పంచ్ నరేష్,తమ్మడపల్లి సతీష్,గుండ్ల నర్సయ్య,బాలు నాయక్,భూక్య శ్రీను,భూక్య వెంకన్న,భద్రు,వీరన్న,సుందర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో పాఠశాల విద్య కీలకమైంది



చిన్నగూడూరు,మార్చి15,ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల విద్య అత్యంత కీలకమైందని మండలంలోని జయ్యారం పాఠశాల ప్రధానోపాద్యాయురాలు ఉషశ్రీ అన్నారు. శుక్రవారం పదొవ తరగతి విద్యార్థులకు పాఠశాలలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా ఉన్నతస్థాయికి ఎదగాలంటే పదొవ తరగతి కీలకమైందని అన్నారు. విద్యార్థులు ఉన్న కొద్దిపాటి సమయాన్ని వృధా చేయకుండా చదివి ఉత్తమ ఫలితాలు సాదించి తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# లక్ష్యాంతో ఉన్నత స్థాయికి ఎదగాలి



తొర్రూరు,మార్చి 15,ప్రభాతవార్త

పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు లక్ష్యాన్ని ఏర్పరచుకొని కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని హరిపిరాల హైస్కూల్ హెచ్ఎం బి.వెంకటేశ్వరరావు తెలిపారు.శుక్రవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు తమ జ్ఞాపకాలను పాఠశాలతో,ఉపాధ్యాఉలతో,ఉన్న అనుబంధాన్ని తోటి వారితో పంచుకున్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్తు మార్గ నిర్దేశం చేస్తూ పరీక్ష మెలకువలు చెప్పారు.ఈ సందర్భంగా హెచ్ఎం బీవీరావు మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ జిపిఏ సాధించి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.కష్టపడి చదివితే దేనినైనా సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు.అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు,పలు సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ఈ సమావేశంలో ఉపాధ్యాయులు రవి,సుధాకరాచారి,మధుకర్,రాజేశ్వర్,కుమార్,సంపత్ కుమార్,శంకర్,చంద్రప్రకాష్,సంపత్,మహేందర్,శ్రీనివాసులు,నిమ్మల రవి,విజయలక్ష్మి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సేవలతో ఖాతాదారుల మన్ననలు

తొర్రూరు,మార్చి 15,ప్రభాతవార్త

మెరుగుల సేవలతో ఖాతాదారుల మన్ననలు పొందుతున్నామని ఏపీజీవీబీ నోడల్ అధికారి శ్రీనివాస్ అన్నారు.మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఏపీజీవీబీ ఆధ్యర్యంలో గురువారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం నిర్వహించారు.దానిలో భాగంగా మండలంలోని వెలుకట్ట గ్రామానికి చెందిన కొరివి ఎల్లయ్య ఇటీవల చెట్టుపై నుంచి పడి మృతిచెందగా బ్యాంకు నుంచి మంజూరైన రూ.20 లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.



ఈ సందర్భంగా నోడల్ అధికారి మాట్లాడుతూ వాణిజ్య బ్యాంక్‌లకు దీటుగా ఏపీజీవీబీ బ్యాంకు అన్ని రకాల సేవలను అందిస్తుందన్నారు.ఎస్‌హెచ్‌జి రుణాలు సకాలంలో చెల్లిస్తే వడ్డీ రాయితీ లభిస్తుందని డైరీ ఫామ్,కోళ్లఫామ్,ఫిషరీ ఫామ్,హార్వెస్టర్ మొదలగు రుణాలు సిబిల్ స్కోర్ ఆధారంగా ఇస్తామని ఆసక్తి గలవారు బ్యాంకులో సంప్రదించాలని కోరారు.రూ.1 వెయ్యితో రూ.20 లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు.ప్రతి ఖాతాదారుడు బీమా చేసుకొని కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించాలన్నారు.బ్యాంకులో అందించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా,అటల్ పెన్షన్ యోజన పథకాలు వినియోగించుకోవాలన్నారు.తెలుగు రాష్ట్రాల్లో 79 లక్షల మంది ఖాతాదారులకు సేవలను అందిస్తూ రూ.56 వేల కోట్ల వ్యాపారాన్ని సాగిస్తున్నామని వివరించారు.డిపిజిట్లపై అధిక వడ్డీ చెల్లిస్తూ,అన్ని వర్గాల ప్రజలకు అవసరమైన ప్రభుత్వ,ప్రైవేట్ రుణాలను అందిస్తున్నామన్నారు.గృహ,బంగారం రుణాల్లో మెరుగైన వృద్ధి,మొండి బకాయిల వసూళ్లలో మంచి పనితీరును కనబరుస్తున్నాయన్నారు.కార్యకలాపాల విస్తరణ,ఖాతాల నిర్వహణ,నాణ్యత వంటి విషయాల్లో ఈ బ్యాంకులు మంచి ప్రగతిని చూపిస్తున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఎఫ్ఎంసీ కౌన్సిలర్ ఎం.ప్రేమ్ కుమార్,బ్యాంకు మేనేజర్ శ్రావణ్ కుమార్,సిబ్బంది జ్యోతి,శైలజ,లత శ్రీ మేఘన,పార్వతీశం,అఖిల్,ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తోటలో పొగలు,స్పందించిన అధికారులు

ఇనుగుర్తి,మార్చి 15, ప్రభాతవార్త



మండలంలోని చిన్యాతండాకు సమీపంలో ఉన్న ఫారెస్టు జామాయిల్ తోటలో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పువేశారు.అనిప్పు రాసుకుని పోగలు రాసుకుని వస్తుంటే స్థానికులు గమనించి ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు.వెంటనే ఫారెస్టు అధికారి శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో అమంటలు ఆర్పించారు.సమయానికి స్పందించకుంటే జమాయిల్ తోట దగ్ధమయ్యేదని,ఈ చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సమ్మయ్య,బిక్షం,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత అరెస్టు అప్రజాస్వామికం

నర్సింహులపేట,మార్చి 15, ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం అప్రజ్వామికమని బిఆర్ఎస్ నాయకులు కోటగిరి చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ప్రజాస్వామ్యదేశంలో ప్రతిపక్షాలపై ఈలాంటి దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు.ప్రతిపక్షాలపై పాలక పార్టీలు కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడి బెదిరించడం సరికాదన్నారు.ప్రభుత్వ వ్యవస్థలను పావులుగా వాడుకుని,ప్రభుత్వ వ్యవస్థను అపవాస్యం చేస్తున్నారని మండిపడ్డారు.

## సీతారాం నాయక్‌కు ఎంపి టికెట్ ఇవ్వడం హర్షనీయం

ఇనుగుర్తి,మార్చి 15, ప్రభాతవార్త

ప్రొఫెసర్ సీతారాం నాయక్‌కు భారతీయ జనతాపార్టీ ఎంపి టికెట్ కెటాయించడం హర్షనీయమని బిజేపి మండల అధ్యక్షులు పంజాల వాసుదేవ్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....తెలంగాణ అభివృద్ధిపై ముందుచూపు ఉన్న వ్యక్తి కలిగిన మేధావి సీతారాం నాయక్‌కు మానుకోట ఎంపి టికెట్ ఇవ్వడంతోపార్టీ పార్టీ అభ్యర్ధి గెలుపుఖాయమన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన మేయర్

వరంగల్ కార్పోరేషన్, మార్చి 15 ప్రభాతవార్త :

కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు నగర మేయర్ గుండు సుధారాణి పంపిణీ చేశారు. శుక్రవారం బల్దియా పరిధిలోని 29వ డివిజన్ రామన్నపేట బుద్ధజగన్ ఇంటీ సమీపంలో కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డితో కలిసి మేయర్ గుండు సుధారాణి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త

మానుకోట ఎంపిగా బలరాంనాయక్ గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ శ్రేణులందరు కలిసికట్టుగా పని చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అన్నారు. మండలంలోని మట్టెవాడ గ్రామంలో అక్కడి గ్రామ కాం గ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికాయి. ర్యాలీ నిర్వహించిన అనంతరం గ్రామంలో పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపించినట్లుగానే ఎంపిగా బలరాంనాయక్‌ను గెలిపించాలన్నారు. మట్టెవాడ, నేలవంచ, దొరవారితిమ్మాపురం గ్రామాలతో పాటు పరిసర గ్రామాల అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అర్హులైన పోడు రైతులకు హక్కు పత్రాలిస్తామన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను విజయవంతంగా ప్రారంభించి అమలు చేస్తున్నామన్నారు. కాం గ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు కాం గ్రెస్‌లో చేరేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారికి ఎట్టి పరిస్థితుల్లో పార్టీ అవకాశం ఇవ్వబోదన్నారు. ఎక్కడ సందు దొరుకుతుందా పార్టీలో చేరుదామని కొంతమంది నాయకులు



చూస్తున్నారని, స్థానిక పార్టీ నాయకుల ప్రమేయం లేకుండా, తీర్మానం లేకుండా వారిని పార్టీలో చేర్చుకునేది లేదని, తాను అధిష్టానంతో కూడా మాట్లాడుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లుతో పాటు రమేష్‌చందర్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, బొల్లికొండ మధు, మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, గ్రామ అధ్యక్షుడు వాసం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.




# శాంతి భద్రతల పరిరక్షణే కర్తవ్యం

**వరంగల్ నగరంలో సిఆర్‌పిఎఫ్ పోలీసులతో కవాతు**

**ఇంతేజార్గంజ్ సిఐ మచ్చ శివకుమార్**

పోచమ్మ మైదాన్, మార్చి 15, ప్రభాతవార్త



రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వరంగల సిపి అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు ఏసిపి వరంగల్ నందిరామ్ నాయక్ సూచనల మేరకు ఇంతేజార్గంజ్ సిఐ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ పోలీసులతో కలిసి వరంగల్ చౌరస్తా నుంచి కాశీబుగ్గ చౌరస్తా మీదుగా వివేకా నంద కాలనీ వరకు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ నగర ప్రజల్లో శాంతి భద్రతల పట్ల ఎలాంటి అపోహలు లేకుండా ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి అలాగే ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి శుక్రవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించినట్టు సిఐ తెలిపారు.

# విశ్వబ్రాహ్మణులకు కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

కేసముద్రం, మార్చి 15, ప్రభాతవార్త



విశ్వబ్రాహ్మణుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని మండల స్వర్ణకార సంఘం అధ్యక్షుడు భోగోజు నాగేశ్వరచారి డిమాండ్ చేసారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత విశ్వబ్రాహ్మల బ్రతుకులు బాగుపడతాయని అనుకుంటే తమ ఆశలు అడియాసల య్యాయన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆత్మా హుతి చేసుకున్న శ్రీకాంతాచారి విశ్వబ్రాహ్మణుడేనన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో విశ్వబ్రాహ్మణుల కొరకు చేసిందేమీలేదన్నారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణుల సంక్షేమం గురించి ఆలోచించాలన్నారు. రాష్ట్రంలో అన్ని కులాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఉన్నట్లుగానే విశ్వబ్రాహ్మణులకు కూడా కార్పోరేషన్ ఏర్పాటు చేసి కులవృత్తిపై జీవనం కొనసాగిస్తున్న కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఈ ప్రాంతవాసిగా ఉన్న ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్‌లు దీనిపై దృష్టి సారించి ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని విజ్ఞప్తి చేసారు.

## మృతురాలి కుటుంబానికి ఎంపి పరామర్శ

గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ముత్యం శ్రీనివాస్ తల్లి ముత్యం గౌరమ్మ రెండు రోజుల క్రితం మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులను మానుకోట ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత శుక్రవారం పరామర్శించారు. ముత్యం శ్రీనివాస్ సోదరులతో మాట్లాడి తన సంతాపం వ్యక్తం చేసారు. ఎంపి వెంట ఆ పార్టీ నాయకులు రామన్ననాయక్, బత్తుల రమేష్ తదితరులు ఉన్నారు

# పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి

కేసముద్రం, మార్చి 15, ప్రభాతవార్త

ప్రస్తుతం పాఠశాలల్లో ఒక్కపూట తరగతులు నిర్వహిస్తున్నందున విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఎస్ఐ వంశీధర్ కోరారు. పాఠశాలల నుండి వచ్చిన తర్వాత పిల్లలు ఈతల పేరుతో బావులు, చెరువులు, వాగుల వైపు వెళ్లకుండా చూడాలని కోరారు. పిల్లలను బయటకు వెళ్లకుండా ఇంటి దగ్గరే ఉంచుకోవాలన్నారు. వేసవి తాపం కారణంగా పిల్లలు బయటకు వెళితే వడదెబ్బ బారిన పడే అవకాశముందన్నారు. అదే విధంగా ఈ వేసవిలో దొంగతనాల పట్ల కూడా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు.

# శ్రీస్వయంభు ఆలయమునకు రూ.38 లక్షల 89వేలు రాబడి

**కార్యనిర్వహణ అధికారి కొండారెడ్డి**

మల్లెచెరువు మార్చి 15 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్ట కామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం జరిగిన ధర్మకర్తల సమావేశంలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ మహా శివరాత్రి శివపార్వతుల కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర కార్యక్రమాలకు దేవాలయంనకు రూ.38,89,889లు రాబడి వచ్చిం దని తెలిపారు. కానుకల హుండీల ద్వారా రూ.10,48,012లు, దుకాణములు, తైబజార్, దర్శనములకు, కొబ్బరికాయలపాటు, లడ్డుప్రసాదములపాట ద్వారా రు. 28,41,877 మొత్తం కలిపి రూ.38,89,889లు రాబడి వచ్చిందని వివరించారు. ఆలయ అభివృద్ధి కార్య క్రమాల గురించి చర్చించారు. ఈ సమావేశంలో ఆలయ ఛైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, ఒరుగంటి నర్సింహారావు, కమతం శ్రీనివాసరావు, గుగులోతు పద్మ, మామిడి గణేష్, చాగంరెడ్డి గోవిందరెడ్డి, కర్నాటి సత్యనారాయణరెడ్డి, పందిరి నాగిరెడ్డి, భావన వెంకటేశ్వరరావు, పసుపులేటి శంభయ్య, ఉన్నూరు వెంకటేశ్వర్లు, చినపంగు చినబాబు, సుంకరబోయిన చందర్‌రావు, ఉప్పతళ్ల శంకర్, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నరసింహారెడ్డితోపాటు ప్రజాప్రతినిధులు, జాతర కమిటీలసభ్యులు పాల్గొన్నారు.

## చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

కొండమల్లేపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:

సజ్జలు, జొన్నలు, రాగులు, తైదలు వంటి చిరు ధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం ఏర్పడుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గుండాల వరలక్ష్మి అన్నారు. శుక్ర వారం మండల పరిధిలోని రామునిగుండ్లతండా అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన పోషణ్ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందించే మధ్యాహ్న భోజనంను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆకుకూరలు, చేపలు, కూరగాయలు, పాలు, పండ్లను ఆహారపు అలవాట్లలో భాగంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు సుజాత, విజయ, సుశీల, కవిత, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ భవన్ ప్రారంభించాలని ఎమ్మెల్యేకు వినతి

మిర్యాలగూడ, మార్చి 15 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని వెంటనే ప్రారంభించాలని మిర్యాలగూడ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, వేములపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్యలు శుక్రవారం డిమాండ్ చేశారు. ఏడాదిక్రితమే పూర్తయిన భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్)ని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు.

# పోషక పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,15మార్చి,ప్రభాతవార్త:

చిన్నారులు ,గర్భిణీ స్త్రీలు, బాలింతలు,కిశోర బాలికలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను విస్తృత పరిచేందుకు నిర్వహిస్తున్న పక్షోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి అన్నారు.పోషణ్ పక్వాడ పక్షోత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని కంపసాగర్ అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో చిరు ధాన్యాల వినియోగం,తల్లిపాల ప్రాముఖ్యత,విటమిన్స్ మినరల్స్‌తో కూడిన పదార్థాల వినియోగంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కరుణ,ధనమ్మ,మహిళలు ,తదితరులు ఉన్నారు.




# ఈ నెల 18న ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలు

## -పరీక్ష నిర్వహణకు సెంటర్లను సిద్ధం చేస్తున్న విద్యాశాఖ

*నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త*

ఈ సంవత్సరం జరిగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెల 18 సోమవారం రోజు నుండి ప్రారంభం కావడంతో సంబంధిత విద్యాశాఖ అధికారులు పరీక్షా నిర్వాహణ కేంద్రాలను సిద్ధం చేసే పనులలో నిమగ్నమయ్యారు. నల్లబెల్లి మండలంలోని 392 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో పాల్గొంటున్నట్లు మండల ఇంచార్జి విద్యాశాఖ అధికారి చదువుల సత్యనారాయణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. మండలంలోని ఆయా పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థులలో బాలురు 182మంది, బాలికలు 210 మంది పబ్లిక్ పరీక్షల్లో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. తెలుగు మీడియంలో 65 మంది ఇంగ్లీష్‌మీడియంలో 327 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలియజేశారు. తెలుగు మీడియం 65మంది విద్యార్థుల్లో బాలురు 7, బాలికలు 58 మంది ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో 235 మంది ప్రైవేటు పాఠశాలల్లో 157 మంది మొత్తంగా 392 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి పరీక్షలు నిర్వహించే సెంటర్లు మండలంలో మూడు ఉన్నాయని అందులో జడ్పిహెచ్ఎస్ నల్లబెల్లిలో 98మంది విద్యార్థులు, జడ్పిహెచ్ఎస్ రుద్రగూడెంలో 94మంది విద్యార్థులు, మండల కేంద్రానికి చెందిన


SSC ENROLLMENT DETAILS OF NALLABELLY MANDAL : WARANGAL RURAL DISTRICT : 2023-24

| S.No. | Name of the School | T/M No of Students | | | E/M No of Students | | | Total No of Students | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | BOYS | GIRLS | TOTAL | BOYS | GIRLS | TOTAL | BOYS | GIRLS | TOTAL |
| 1 | ZPSS NALLABELLY (N) | 0 | 0 | 0 | 25 | 17 | 42 | 25 | 17 | 42 |
| 2 | ZPSS MEDAPALLY | 0 | 0 | 0 | 16 | 13 | 29 | 16 | 13 | 29 |
| 3 | ZPSS RUDRAGUDEM | 0 | 0 | 0 | 7 | 7 | 14 | 7 | 7 | 14 |
| 4 | ZPSS NARAKKAPET | 0 | 0 | 0 | 9 | 6 | 15 | 9 | 6 | 15 |
| 5 | ZPSS NANDIGAMA | 0 | 0 | 0 | 11 | 13 | 24 | 11 | 13 | 24 |
| 6 | ZPSS SHANIGARAM | 7 | 0 | 7 | 0 | 0 | 0 | 7 | 0 | 7 |
| 7 | ZPSS RANGAPURAM | 0 | 0 | 0 | 3 | 5 | 8 | 3 | 5 | 8 |
| 8 | TW AHS MUDUCHENKALAPALLY | 0 | 24 | 24 | 0 | 38 | 38 | 0 | 62 | 62 |
| 9 | KGBV NALLABALLI (G) | 0 | 34 | 34 | 0 | 0 | 0 | 0 | 34 | 34 |
| 10 | ZPSS MUCHIMPULA | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| | Govt School Total | 7 | 58 | 65 | 71 | 99 | 170 | 78 | 157 | 235 |
| 1 | KAKATIYA BRILLIANT STAR SCHOOL | 0 | 0 | 0 | 74 | 38 | 112 | 74 | 38 | 112 |
| 2 | KARUNYA JYOTHI SCHOOL (EM) NALLABELLY | 0 | 0 | 0 | 30 | 15 | 45 | 30 | 15 | 45 |
| | Private School Total | 0 | 0 | 0 | 104 | 53 | 157 | 104 | 53 | 157 |
| | Grand Total | 7 | 58 | 65 | 175 | 152 | 327 | 182 | 210 | 392 |

కారుణ్యజ్యోతి హైస్కూల్‌లో 200 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు వీలుగా అన్ని సౌకర్యాలతో సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఏడు పదో తరగతి పరీక్షల్లో బాలికలే ఎక్కువ మంది హాజరు కావడం విశేషం. పరీక్షా కేంద్రానికి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన ఆ విద్యార్థులను అనుమతించే విధంగా విద్యాశాఖ వెసులుబాటు కల్పించిందని ఆయన పేర్కొన్నారు. పరీక్షా నిర్వహణ కేంద్రాల ప్రాంగణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుతో పాటు పోలీస్‌శాఖ సహకారంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు మాస్‌కాపింగ్‌కు పాల్పడితే ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదువుకొని ఇలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షల్లో పాల్గొని అత్యధిక మార్కులు సాధించి ఉన్న స్థాయికి ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు.

# భూలోక వైకుంఠం పేరుతో ప్రజలకు శఠగోపం..!!

మొదటి పేజీ తరువాయి :

శఠగోపం పెడుతున్న వైనాలు మండలంలో నానాటికి పెరిగిపోతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫామ్ ల్యాండ్‌కు రిజిస్ట్రేషన్లు లేకపోయినా ఇంటినంబర్లను అంటగడుతూ కొనుగోలుదారులను నిండా ముంచుతున్న వైనం రఘునాథపల్లి మండలకేంద్రంలో నెలకొంది..రఘునాథపల్లి మండల కేంద్రంలో కొందరు యథేచ్ఛగా ఫామ్‌ల్యాండ్ వ్యాపారం ప్రభుత్వ నిబంధనలు యథేచ్ఛగా ఉల్లంఘన, ఫామ్‌ల్యాండ్ రిజిస్ట్రేషన్ చేయమని ఒకవైపు అధికారులు చెబుతున్నా ఎకరాలకు ఎకరాలు మాపిస్తు ఫాంల్యాండ్ వ్యాపారం కొనసాగిస్తున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలు ఉల్లంఘిస్తూ మండలంలోని దాదాపు అన్ని గ్రామపంచాయతీ పరిధిలోని అశ్వరావుపల్లి, జాఫర్‌గూడెం, ఖిలాషాపురం, మేకలగట్టు, మండేలగూడెం, బాంజీపేట శ్రీమన్నారాయణపురం, నిడిగొండ, గిద్దబండతండా నిబంధనలకు విరుద్ధంగా గుట్టలను తవ్వేస్తున్నారు. రియల్ వ్యాపారులు కొందరు కొన్ని ఎకరాలు కొని బ్రోచర్లలో ఉన్న వ్యవసాయ భూములను ఇరవై ముప్పై లక్షలకు ఎకరం చొప్పున కొనుగోలుచేసి భూమిని చదునుచేసి అందులో నాలుగు పండ్లచెట్లు, కొబ్బరిచెట్లు నాటిస్తూ బ్రోచర్‌లో పార్కులు, కమ్యునిటీహాల్, స్విమ్మింగ్‌పుల్స్, గెస్ట్‌హౌజ్ అంటూ అటు హైదరాబాద్, హన్మకొండ జాతీయ రహదారికి సమీపంలోని అనిచూపిస్తు గుంటకు ఆరులక్షల చొప్పున రేటు ఫిక్స్‌చేసి మరీ అమ్మకాలు చేస్తూ అమాయక ప్రజలకు అంటగడుతున్నారు. ఆదివారం అయ్యిందంటే చాలు కార్లలో ఎక్కడెక్కడినుంచో తీసుకవచ్చి మరీ అంటగడుతున్నారు. రియల్ ఎస్టేట్ ఈఫామ్ ల్యాండ్ వ్యాపారులు తెలివిగా ఇతరుల నమ్మకాన్ని అడ్డంపెట్టుకుని మార్కెటింగ్ టీమ్‌ను ఏర్పాటు చేసుకున తమ వెంచర్ స్థలాన్ని భూలోక వైకుంఠం అంటూ ప్రచారం చేసుకుని అమాయకులను మోసం చేస్తూ వారిని ఆర్థికంగా దెబ్బతీస్తున్నారు. ఫామ్‌ల్యాండ్ చేసిన భూమిని అసలు గుంట చొప్పున రిజిస్ట్రేషన్ చేయమని ఓవైపు అధికారులు చెబుతుంటే మరోవైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మాత్రం ఇండ్లను కేటాయిస్తు కోట్లు



గడిస్తున్నారు. తీరా రిజిస్ట్రేషన్ దగ్గరకు వెళ్లేసరికి అధికారులు ఫామ్ రిజిస్ట్రేషన్ చేయమని చెప్పేసరికి రియల్ ఎస్టేట్ వ్యాపారుల అసలురంగు బయటపడేసరికి కొన్నవారు నిలదీస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. లేకపోతే రిజిస్ట్రేషన్ అవుతుందని, ఇలా భూములు నాలుగు కొని డబ్బులతో ఫాంల్యాండ్‌పేరుతో అమాయక ప్రజలను మోసంచేసి కోట్లు కూడగట్టుకోవచ్చుననుకునే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత సంబంధిత రెవెన్యూ, పంచాయితీ, మైనింగ్, ఫారెస్ట్ అధికారులదేనన్నారు. ఇప్పటికైనా స్పందించి ల్యాండ్‌ను ఫాంల్యాండ్ పేరుతో మండలంలో జరుగుతున్న అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఎంతోమంది అమాయక ప్రజలు మోసానికి గురయ్యే అవకాశం ఉందని కోరుతున్నారు.



# ఆర్టీసీ బస్సు.. డీసీఎం వ్యాన్ ఢీ..

మొదటి పేజీ తరువాయి :

జయశంకర్ భూపాలపల్లి జిల్లా శివారు జాతీయ రహదారి మల్లంపల్లి క్రాస్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం జరిగింది. ఎదురెదురుగా





ఆర్టీసీ బస్సు.. డీసీఎం వ్యాన్ ఢీకొనగా 11 మందికి గాయాలయ్యాయి. వేగం మూలంగానే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు వెల్లడించారు. గాయపడిన వారిని 100 పడకల ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కాగా, విషయం తెలుసుకున్న భూపాలపల్లి సీఐ నరేష్‌కుమార్, ఎస్సై పవన్‌కుమార్‌లు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. క్షతగాత్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.







# ధరణి రికార్డులు పరిశీలించిన కలెక్టర్

మొదటి పేజీ తరువాయి :



ప్రజాపాలన దరఖాస్తు దారుల తప్పులు దొర్లకుండా ఈ-కేవైసీని నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. అందులో భాగంగా రికార్డు రూం, రిజిస్ట్రేషన్ రూంలను పరిశీలించిన అనంతరం రికార్డుల వివరాలను అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ధరణిలో నమోదైన భూమి, పెండింగ్ దరఖాస్తులపై పరిశీలన చేసి త్వరితగతిన పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సేవా కేంద్రాలను ఆయన సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి, మహాలక్ష్మీ దరఖాస్తుల నమోదు ప్రక్రియలో ఎటువంటి తప్పులు దొర్లకుండా పకడ్బందీగా ఈకేవేసీని పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా అధికారులకు పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రజాపాలన దరఖాస్తులపై ప్రతీ రోజు ఈ నమోదు ప్రక్రియపై రిపోర్టు ఇవ్వాలని అధికారులను ఆయన ఆదేశించారు. అంతకుముందు తహసీల్దార్ కార్యాలయంలో ఎంపీపీ మేకల వరలక్ష్మీ నరేందర్, జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందించారు. అనంతరం ప్రజాపాలన కార్యక్రమంపై చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, ఎంపీడీవో శ్రీనివాస్, ఆర్ఐ బలరాం సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఓటుహక్కు పొందాలి

## -అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటుహక్కు తప్పనిసరిగా పొందాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో వినియోగ దారుల ఫోరం సమావేశాన్ని పురస్క రించుకుని పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులతో



అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ మాట్లాడారు. ఓటుహక్కు నమోదుపై ప్రతీ ఒక్కరికి అవగాహన పరచాలని అత్యధిక ఓటునమోదు శాతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా స్వీప్ కార్యక్రమాన్ని పురస్క రించుకుని ఫ్లెక్సీని ప్రదర్శింపచేసి విద్యార్థిని విద్యార్థులను చైతన్యవంతులను చేశారు. ఈ స్వీప్ కార్యక్రమంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, జిల్లా అధికా రులు వినోద్‌కుమార్, రోజారాణి, ప్రసాద్, ఇస్మాయిల్, మహాత్మా జ్యోతిరావుపూలే గురుకులం ప్రిన్సిపాల్ అనిత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే

*భూపాలపల్లి రూరల్, మార్చి 15, ప్రభాతవార్త*



భూపాలపల్లి ప్రధాన జాతీయ రహదారిపై శుక్రవారం డిసీఎం వ్యాను ఆర్టీసీ బస్సు ఎదురెదురుగా ఢీకొని 11మంది గాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న భూపాల పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే వరంగల్‌కు తరలించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

## సామాజిక సేవకుడు బెజ్జంకి ప్రభాకర్‌కు సన్మానం

*నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలో జిల్లా వినియోగదారుల సంఘం ప్రతిభ స్వచ్ఛంద సంస్థ నిర్వహించిన ఒక కార్యక్రమంలో నర్సంపేట పట్టణానికి చెందిన సమాజ సేవకుడు, స్వయంకృషి సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్‌ను ఆడపిల్లల, బాలల, మహిళల రక్షణకు కృషి చేస్తున్నందులకు గుర్తుగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల సంఘం రాష్ట్ర ప్రతినిధి ఠాకూర్‌రతన్‌సింగ్, జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్‌గౌడ్, వినియోగదారుల సంఘం బాధ్యులు తెరల యుగేందర్, ఈగ సత్యనారాయణ, మహిళా సమన్వయం సమితి అధ్యక్షురాలు చిలువేరు రజినిభారతి, అంగన్వాడీ రాష్ట్ర నాయకురాలు నల్లా భారతి, మహిళా సంఘాలకు చెందిన గుర్రం అరుణ, పెండెం రాజేశ్వరి, మైస వసంత, ఖాజబి, కొయ్యడి సరళ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వినియోగదారుల హక్కుల దినోత్సవం

*నర్సంపేట, మార్చి 15, ప్రభాతవార్త*




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని వాణిజ్యశాస్త్రం, అర్ధశాస్త్ర విభాగాలు సంయుక్తంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ అధ్యక్షతన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధునిక మార్కెట్‌లో వినియోగదారుడే రాజు అని తెలిపారు. వ్యాపార సంస్థలు వినియోగదారుడి అవసరాలు దృష్టిలో పెట్టుకొని వస్తువులు సేవలు తయారు చేయాలని సూచించారు. ప్రతి వినియోగదారుడు తన హక్కులను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుడి సంరక్షన కొరకు చట్టాలు అమలు చేశాయని తెలిపారు. వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ బి.విష్ణుకుమార్ మాట్లాడుతూ భారతదేశంలో వినియోగదారుడి పరిరక్షణ చట్టంలో వినియోగదారుడికి అందుబాటులో ఉన్న వివిధ హక్కుల గురించి వివరించారు. వినియోగదారుల కోర్టుల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఏ.శ్రీనాథ్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి డా.బి.విష్ణకుమార్, పరీక్షల నియంత్రణ అధికారి డా.ఐ.శివనాగశ్రీను, అర్ధశాస్త్ర విభాగాధిసతి యం.సమ్మయ్య, టి.రమేష్, డా.జె.లకన్‌సింగ్, డా.బి.రమేష్, డా.జి.ప్రసూన, యల్.సత్యనారాయణ, పి.త్యాగాయ్య, డా.ఆర్.కుమారస్వామితో పాటు నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం ట్రస్ట్ చైర్మన్‌కు ఆత్మీయ సన్మానం

*నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త*

ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర దేవాలయ ట్రస్టు చైర్మన్ లచ్చుపటేల్‌ను శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ ప్రజలను ఎల్లవేళలా చల్లగా చూసే వనదేవతలైన గిరిజన దేవతలు సమ్మక్కసారలమ్మ దేవాలయ ట్రస్ట్ చైర్మన్ లచ్చుపటేల్ నల్లబెల్లి మండల కేంద్రానికి రావడం సంతోషకరమని వారిని ఆత్మీయంగా శాలువా కప్పి ఘనంగా సన్మానించామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబరగొండ రాజు, అనంతుల రాజ్‌కుమార్, చోటుహెంగేరమేష్, మహిళాగాని భాస్కర్ ఆకపోయిన సురేందర్, కుంజ నాగభూషణ్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు దళితబంధు వెంటనే అందించాలి

*నల్లబెల్లి, మార్చి 15, ప్రభాతవార్త*




గత ప్రభుత్వం ఎంపిక చేసిన అర్హులైన దళితులకు వెంటనే దళజత బందు అందజేయాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేధిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి రిజిస్టర్ పోస్టు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళిత బందు రెండో విడుత కార్యక్రమంలో భాగంగా మండలంలోని 147 మంది దళితబంధుకు ఎంపిక చేసి వారికి అందించే ప్రాసెస్‌ను గతంలో పూర్తి చేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల కోసం నోటిఫికేషన్ ప్రకటించడంతో దళిత బంధు రెండో విడత లబ్ధిదారులకు అందకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి దళజత కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 12లక్షల రూపాయల యూనిట్ను అందజేస్తామని హామి ఇవ్వడం అభినందనీయమని అన్నారు. వెంటనే ఈ హామిని నెరవేర్చి అర్హులైన ఎంపిక కాబడిన దళితులకు రెండో విడుతలో భాగంగా ప్రతి కుటుంబానికి 12లక్షల రూపాయల దళిత బందును అందించి వారిని ఆర్ధికంగా ఎదిగేందుకు సహకరించాలని ఆయన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ దళితబందు అర్హులకు అందేందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వినతిపత్రాన్ని పోస్టు ద్వారా పంపించడం జరిగిందన్నారు.

## పశుసంపద పెంపొందించుకోవాలి

*దుగ్గొండి, మార్చి 15, ప్రభాతవార్త*



పశుసంపదను పంపొందించుకోవాలని పశువైద్యాధికారి రామ్మోహన్ అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం వంద పశువులకు గాలి కుంటు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. పశువులకు గాలి కుంటువ్యాదులు సోకకుండా టీకాలు వేశారు. పశుసంపదను రక్షించుకోవాలన్నారు. ఈ వేసవి కాలంలో పశువులకు ఎలాంటి వ్యాదులు సోకకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామునూరి సుమన్, వెటర్నరి అసిస్టెంట్ కవిత, గోపాలమిత్ర కుమారస్వామి, ఓఎస్ శివ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త*

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కార్యకర్తల మృతిపట్ల ఆ పార్టీ నాయకులు విచారం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మూడు పూలు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాదపడుతూ మరణించగా విషయాన్ని తెలుసుకున్న గోపాల్‌నాయక్ వారి స్వగృహానికి వెళ్లి మృతుని ప్రార్ధీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం ఆయన కుమారుడు మూడు వెంకన్నని నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, మాజీ ఉపసర్పంచ్ బాణోతు వీరన్ననాయక్, నాయకులు బోనగిరి స్వామి, వీరునాయక్, బోనగిరి సారయ్య, గడ్డి భద్రు, బాలునాయక్, కయాజ్, వీరు పోటీయానాయక్, తేజావత్ శివ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మరాయినిపహాడ్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం

*చెన్నారావుపేట, మార్చి 15, ప్రభాతవార్త*



మండలంలోని తిమ్మరాయినిపహాడ్ గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం గుడి ఆవరణంలో సీడెఫ్ నిదులతో నిర్వహించబోయే ఆరు లక్షల రూపాయల విలువగల కాంక్రీటు పనులను కాంగ్రెస్ నాయకులు, గుడిపెద్దలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అత్యధిక నిధులు గ్రామానికి తీసుకొని వచ్చి అభివృద్ధిలో ముందు ఉండేలా ప్రయత్నం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫాదర్ యాగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా సెక్రటరి మొగిళి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు జయరాజ్, మాజీ సర్పంచ్ సిద్దెన రమేష్, మాజీ సర్పంచ్ తప్పెట రమేష్, జోర్నెస్, నిజాముద్దీన్, దేవదానయ్య, యూత్ నాయకులు మంద నరేష్, మంద రాజు, మంద విజయ్, జోజి, సేవ్య, నయిం, పాషా, గుడి పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కి అశోక్ జన్మదిన వేడుకలు

*నెక్కొండ, మార్చి 15, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి గెస్ట్‌హౌజ్ నందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్మదినం సందర్భంగా నేరేడు మొక్క నాటి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగు హాజరైన సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్‌రెడ్డి, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రగు, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల మహిపాల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు లావుడ్య తిరుమల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ్ పక్వాడ్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్ల ర్యాలీ

### -అవగాహన కార్యక్రమం

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్వాడీ టీచర్లు మండల కేంద్రంలో పిల్లల తల్లులు, గర్భవతులు, బాలింతలకు పిల్లల ఎదుగుదల గురించి, చిరుధాన్యాల గురించి అవగాహన కల్పించి వారికి ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. అనంతరం పోశన పక్వాడ్ గురించి తెలియజేసి ఏర్పాటు చేసినటువంటి కోఆర్డినేటర్స్(ఐసిపిసి) ఇంటిగ్రేటెడ్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి కళ్యాణి, పోషణ అభ్యాస్ అధికారి తేజశ్రీ మాట్లాడుతూ.. ఆడపిల్లలను రక్షిద్దాము, వారికి చేయుతనిద్దం బేబీ బచావో బేబీ పడవో అనే అంశం మీద మండల ఆశా వర్కర్లకు, అంగన్వాడీ టీచర్లకు అవగామణ కల్పించారు. అనంతరం పోషణ అభియాన్ పోశన్ పక్వాడ్ మీద అంగన్వాడీ టీచర్లు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో తేజశ్రీ, కళ్యాణితోపాటు అంగన్వాడీ సూపర్వైజర్ సుజాత, వ్యవసాయ అధికారి కళ్యాణి, వివిధ గ్రామాల నుంచి వచ్చిన అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.